విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

శుక్రవారం 31, జనవరి 2025 8 పేజీలు

బాల్య వివాహాల రహిత జిల్లాగా అన్నమయ్య

– రాష్ట్ర స్త్రీశిశు సంక్షేమ శాఖ రాష్ట్ర కార్యదర్శి సూర్యకుమారి

విశాలాంధ్ర-రాయచోటి: అన్నమయ్య జిల్లాను బాల్య వివాహాల రహిత జిల్లాగా తీర్చి దిద్దాలని రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా ప్రత్యేక అధికారి సూర్యకుమారి ఐసిడిఎస్ అధికారులు, సూపర్వైజర్లను ఆదేశించారు. గురువారం రాయచోటి కలెక్టరేట్ నందు పిజిఆర్ఎస్ హాలులో ఐసిడిఎస్ శాఖ ఆధ్వర్యం లో జిల్లా స్థాయి సమీక్ష కమిటీ సమావేశం నిర్వ హించారు. ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి తో కలిసి సమీక్ష నిర్వహిం చారు. ఆమె మాట్లాడుతూ బాల్యవివాహాల రైతు జిల్లాగా తీర్చిదిద్దేందుకు స్త్రీ మరియు

-4లో

అసాంఘిక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు

జిల్లా ఎస్పీ ఈజీ అశోక్ కుమార్

విశాలాంధ్ర - వల్లూరు : అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవాలని కడప జిల్లా ఎస్పీ ఈజీ అశోక్ కుమార్ పోలీస్ సిబ్బందిని ఆదేశించారు. గురు వారం మండల కేంద్రంలోని వల్లూరు పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసి పలు రికార్డులను పరిశీలించారు. స్టేషన్లో సిబ్బంది విధులను అడిగి తెలుసుకున్నారు. సమర్థవంతంగా విధులు నిర్వహించేందుకు పలు సూచనలు తెలియజేశారు. మండలంలో ఎటు వంటి నేరాలు జరగకుండా పగలు రాత్రి మమ్మురంగా గస్తీ నిర్వహించాలని సిఐ రోషన్‌కు సూచించారు. విజిబుల్ పోలింగ్‌లో భాగంగా గ్రామాలకు వెళ్లి ప్రజలతో ముఖాముఖి మాట్లాడి సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకు కృషిచేసి ప్రజలకు మరింత మెరుగైన సేవలు

-2లో

సీఎం పర్యటనకు పటిష్ట భద్రత

ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి, కలెక్టర్

విశాలాంధ్ర-సంబేపల్లె: రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు ఫిబ్రవరి 1వ తేదీ శనివారం నిర్వహించే పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం కలెక్టర్ శ్రీధర్ చామకూరితో కలిసి సంబేపల్లె మండలంలో సీఎం పర్యటన ఏర్పాట్లలో భాగంగా ప్రకాష్ నగర్ కాలనీ సమీ పంలో హెలిపాడ్ స్థలాన్ని పరిశీలిం చారు. అనంతరం ప్రాథమిక పాఠశాల సమీ పం లో ఎన్టీఆర్ విగ్రహం ప్రారంభోత్సవం ఎన్టీఆర్ సుజల స్రవంతి నీటి పథ కం ప్రారంభోత్సవం కార్య క్రమాన్ని పరిశీలించా రు. అనంతరం సంత రోడ్డు మార్గంలో ఉన్న బొగ్గులవారి పల్లె హరిజనవాడలో కొప్పుల మంగమ్మ, బీసీ కాలనీలో గోళ్ళ వెంకటేశ్వర్లు పెన్షన్ లబ్ధిదారులను గుర్తిం చారు. అనంతరం సచివాల యం ఎదురుగా సమావేశం కోసం ఏర్పాటు చేసిన స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడు తూ ముఖ్యమంత్రి సంబే పల్లెకు వస్తున్న నేపథ్యంలో పకడ్బందీ ఏర్పాట్లు చేయా లని సంబంధిత అధికారులను మంత్రి, ఆదేశించారు. అనంత రం జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటనను ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేసి విజయవంతం చేద్దామన్నారు. పెన్షన్ల పంపిణీలో ప్రజలకు లబ్ధి దారులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి, అర్చన విద్యాసంస్థలు అధినేత మదన్ మోహన్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి మల్లు నర్సారెడ్డి, ఎంపీడీవో రామచంద్ర, తాసిల్దార్ సుబ్రహ్మణ్యం రెడ్డి, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, పాల్గొన్నారు.

సీఎం పర్యటన ఏర్పాట్లపై ఎస్పీ సమీక్ష

విశాలాంధ్ర-కడప : రాష్ట్ర సీఎం నారా చంద్రబాబునాయుడు ఫిబ్రవరి 1న అన్నమ య్య జిల్లా పర్యటన నిమిత్తం ప్రత్యేక విమా నంలో ఎయిర్ పోర్ట్ కు రానున్న నేపథ్యం లో చేపట్టాల్సిన భద్రతా ఏర్పాట్లపై పోలీసు అధికారు లకు జిల్లా ఎస్.పి ఈ.జి అశోక్ కుమార్ పలు సూచనలు చేశారు. భద్రతా చర్యలపై పోలీసు అధికారులు, సిబ్బం ది కి దిశానిర్దేశం చేశారు. ఎయిర్ పోర్ట్ వద్ద కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేయాల ని, అప్రమత్తంగా ఉం డా లని జిల్లా ఎస్.పి ఈ.జి అశోక్ కుమార్ ఆదేశించారు.

ఆర్ట్స్ కళాశాలలో ఎం.కామ్ చదవడానికి అవకాశం కల్పించాలి

యూనివర్సిటీ ప్రధాన ద్వారం ఎదుట ఏఐఎస్ఎఫ్ ధర్నా

వార్త-2లో

పురాతన భవనంలా హజ్‌హౌస్‌ను

- గత ప్రభుత్వ వైఖరితోనే దుస్థితి
- జిల్లా వాసిగా ఉండి మైనార్టీలపై నిర్లక్ష్యం
- అసాంఘీక కార్యకలాపాలకు నిలయంగా హజ్‌హౌస్
- పరిశీలించిన రాష్ట్ర వక్ఫ్‌బోర్డు ప్రభుత్వ సలహాదారు షరీఫ్, ఎమ్మెల్యే పుత్తా

వార్త-2లో

ఏసిబి వలలో ఎస్ఐ

విశాలాంధ్ర -రామసముద్రం : అన్నమ య్య జిల్లా రామసముద్రం సబ్ ఇన్స్పెక్టర్ వెంకటసుబ్బయ్య గురువారం ఏసీబీ ట్రాప్ లో చిక్కుకున్నాడు. ఏసీబీ ఏ ఎస్ పి పరిమ లాంబ కథనం మేరకు వివరాలు గడచిన 23 తేదీన రామసముద్రం పుంగనూరు రోడ్డు మార్గంలో ఏటవాకలి క్రాస్ వద్ద లారీ ఢీకొని దిగుపల్లికి చెందిన వెంకటరమణారెడ్డి పత్తిమ్మ గారి పల్లికి చెందిన గంగాధర్లు మృతి చెందారు. లారీని రిలీజ్ చేసేందుకు లక్ష రూపాయలు యజమానిని డిమాండ్ చేయడంతో లారీ యజమాని ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. దీంతో గురువారం ఓ పెట్రోల్ బంకులో 70 వేల రూపాయలు తీసుకుంటూ ఎస్ఐ వెంకటసుబ్బయ్య రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డాడు. తిరుపతి ఏసీబీ డిఎస్పి జెస్సి ప్రశాంతి పట్టుకున్నారు. రామసముద్రం మండలచరిత్రలో మొట్టమొదటిసారిగా ఒక సబ్ ఇన్స్పెక్టర్ ను అవినీతి శాఖ పట్టుకోవడం తీవ్ర సంచలనంగా మారింది ఎస్ఐ ని అదుపులోకి తీసుకుని విచారణ చేసి నెల్లూరు ఏసీలు కోర్టుకు తరలించనున్నట్లు అధికారులు తెలిపారు.

కక్ష సాధింపునకే ప్రభుత్వం ప్రాధాన్యం

-భవిష్యత్తు మనదే కష్టపడండి ..సముచిత స్థానం కల్పిస్తా..

వైసిపి రీజినల్ కోఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

విశాలాంధ్ర-కడపకార్పొరేషన్ : అనతి కాలంలోనే అసమర్థ ప్రభుత్వంగా పేరుగాంచిన కూటమి పాలనపై పోరాటాలు చేసేందుకు వైసిపి శ్రేణులు సన్నద్ధం కావాలని ఉమ్మడి వైయస్సార్ జిల్లా రీజినల్ కోఆర్డినేటర్ మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిపిలుపునిచ్చారు. కడప నగరం చలమారెడ్డి పల్లె ఎంఎస్ఆర్ వ్యాలీలో గురువారం నిర్వహించిన వైయస్సార్ ఉమ్మడి అనుబంధ సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం లో

-6లో

పేదలకు మంచినీళ్లు అందించడంలో ఇంత నిర్లక్ష్యమా :సిపిఐ

విశాలాంధ్ర–నందలూరు : నందలూరు మండలం పాటూరు పంచాయతీ లోని వెంకటాద్రిపురం ఎస్టీ కాలనీ వాసులకు మంచినీటి పథకం అంధక దశాబ్దాలుగా అవస్థలు పడుతున్న పాలకులు అధికా రులు ఇంత నిర్లక్ష్యంగా ఉండడం దారుణమని గురువారం ఆ గ్రామాన్ని సందర్శించిన సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పి.మహేష్ నియోజకవర్గ కార్యదర్శి ఎం.శివరామకృష్ణదేవరా గ్రామస్తులతో కలిసి ఖాళీ బిందెలతో నిరసన చేపట్టారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ దశాబ్దాలు గడిచి పోతున్న ఎస్టీలకు మంచినీరు అందించడంలో అధికారులు కానీ పాలకుల గాని ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించడం దుర్మార్గమని ఆ ఎస్టీ కాలనీ ప్రజలు మంచినీళ్లు తెచ్చుకోవాలంటే పక్క గ్రామానికి వెళ్లి తెచ్చుకునే పరిస్థితి నెలకొని ఉందని ఇలాంటి పరిస్థితి ఎక్కడ లేదని వెంటనే ఎస్టీ కాలనీకి మంచినీటి పైపులైను ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు.

అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

విశాలాంధ్ర–రాయచోటి: అంగన్వాడీల న్యాయమైన సమస్యలు పరిష్కారం చేయాలని, అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, కనీస వేతనం 26వేలు ఇవ్వాలని ఏపీ అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ అసోసియేషన్ ఏఐటీయూసీ అనుబంధం జిల్లా అధ్యక్షురాలు సరోజమ్మ ప్రభుత్వాన్ని కోరారు. ఆ మేరకు గురువారం రాయచోటికి వచ్చిన మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సూర్య కుమారికి స్టేట్ గెస్ట్ హౌస్ లో ఏఐటీయూసీ అంగన్వాడీ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సరోజమ్మ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 5 సంవత్సరాల నుండి, సెంటర్ల నిర్వహణకు సంబంధించి, అందులో పని చేసేటువంటి వర్కర్స్, మినీ వర్కర్స్, హెల్పర్స్ కు కనీస వతనాలు అమలు చేయకుండా, సుప్రీంకోర్టు హైకోర్టు తీర్పులను అమలు చేయకుండా, రోజురోజుకు వివిధ రకాల యాపు ల తోపని భారం పెంచుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ %డ% హెల్పర్స్ అసోసియేషన్ నాయకులు భారతి, రామ తులసి,రెడ్డమ్మ, రజినీ, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే చైతన్యకు శ్రీనల్లనమ్మ ఆశీస్సులు

కీర్తిపల్లెలో వైభవంగా ఆలయ వార్షికోత్సవం

విశాలాంధ్ర– యర్రగుంట్ల : వీరపునాయునిపల్లె మండలం పాయసంపల్లె పంచాయతీ పరిధిలోని కీర్తిపల్లె గ్రామంలో నిర్మితమైన శ్రీ నల్లనమ్మ తల్లి ఆలయ పంచమ వార్షికోత్స వ వేడుకలు ఘనంగా కొన సాగుతున్నాయి. గురువారం అమ్మవారికి జరిగిన ప్రత్యేక పూజలలో స్థానిక ఎమ్మెల్యే పుత్తా చైతన్యరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనకు అమ్మవారి ఆశీస్సులు తప్పక లభిస్తాయని ఆలయ అర్చకులు దీవించి తీర్థప్రసాదాలు అంద జేశారు. అంతకు ముందు గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యేకు ఆ ప్రాం తంలోని ఎన్డీఏ కూటమి శ్రేణులు బాణాసంచా పేలుళ్ళ, మంగళ వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. పూలమాలలతో ముంచెత్తా రు. ఎమ్మెల్యే ఆలయ కమిటీ సమకూర్చిన చీరలను మహిళలకు పం పిణీ చేశారు. పలువురు యువకులు ఎమ్మెల్యేతో సెల్ఫీలు దిగేందుకు ఉత్సాహం చూపారు. కరచాలనం చేసేందుకు పోటీలు పడ్డారు. ఎమ్మెల్యే చైతన్య సైతం నాయకులను, కార్యకర్తలను ఆప్యాయంగా పలకరిస్తూ వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా పంటల దిగుబడులపై ఆరాతీశారు. బుడ్డశనగ దిగుబడి అంశాన్ని రైతులతో చర్చించారు. వార్షికోత్సవ కార్యక్రమాన్ని ఆలయ ధర్మకర్త రామిరెడ్డి విజయకుమార్ రెడ్డి పర్యవేక్షిస్తున్నారు.

ఆర్ట్స్ కళాశాలలో ఎం.కామ్ చదవడానికి అవకాశం కల్పించాలి

యూనివర్సిటీ ప్రధాన ద్వారం ఎదుట ఏఐఎస్ఎఫ్ ధర్నా

విశాలాంధ్ర–కడప రూరల్ : యోగి వేమన విశ్వవిద్యాలయంలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) ఆధ్వర్యంలో గురువారం కడప నగరంలోని ఆర్ట్స్ కళాశాలలో ఎంకామ్ చదవడానికి అనుమతులు ఇవ్వాలని ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జి.వలరాజు మాట్లాడుతూ నూతన విద్య విధానంలో భాగంగా ప్రభుత్వం 4 డిగ్రీ తీసుకొని వచ్చిందని, నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకుని, హానర్స్ చేయడానికి యూనివర్సిటీ అధికారులు యూనివర్సిటీలో, యూనివర్సిటీ అనుబంధ కళాశాలలో విద్యార్థులు హానర్స్ చేయడానికి అవకాశం ఉందని తెలిపి, ఇప్పుడు కేవలం యూనివర్సిటీలో మాత్రమే చేయాలి అని చెప్పడం సరైంది కాదని ఎంకామ్ చేయడానికి అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అన్ని యూనివర్సిటీలలో లేటరల్ ఎంట్రీ అని విద్యార్థులకు అవకాశం కల్పిస్తున్న యోగివేమన యూనివర్సిటీలో మాత్రం విద్యార్థుల సమస్యల కంటే వ్యక్తిగత స్వప్రయోజనాలు ఎక్కువ అయ్యాయన్నారు. ప్రభుత్వం ఒక పక్కన లేటరల్ ఎంట్రీ కింద అనుబంధ కళాశాల అనుమతిస్తున్నా మని తెలిపి ఆ మేరకు ప్రొసీడింగ్స్ కూడా వదిలి విద్యార్థులను గందరగోళానికి వదిలేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు ఉన్న, వాటిని చెల్లించలేక, యూనివర్సిటీలో అవకాశం ఉన్న జాయిన్ కాలేక ఇబ్బంది పడుతున్నారు. కావునా విద్యార్థులకు ఆర్ట్స్ కళాశాల లోనే ఎం.ఎ, ఎంకామ్ లేటర్ ఎంట్రీ అనుమతివ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి తేజ,నాయకులు చంద్ర,అరుణ్, ఈశ్వర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, సాయి మధు, హరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పురాతన భవనంలా హజ్‌హౌస్

గత ప్రభుత్వ వైఖరితోనే దుస్థితి– జిల్లా వాసిగా ఉండి మైనార్టీలపై నిర్లక్ష్యం

– అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా హజ్‌హౌస్

–పరిశీలించిన రాష్ట్ర వక్ఫ్‌బోర్డు ప్రభుత్వ సలహాదారు షరీఫ్, ఎమ్మెల్యే పుత్తా

విశాలాంధ్ర–చెన్నూరు : గత తెలుగు దేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రాయలసీమకే తలమానికంగా ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా కడప జిల్లాలో మైనార్టీలు అధికశాతం ఉన్నారన్న ఉద్దేశ్యంతో 13 ఎకరాలలో దాదాపు 26 కోట్లు రూపాయలతో హజ్‌హౌస్‌ను నిర్మిస్తే వైసీపీ ప్రభుత్వంలో పురాతన భవనంలా మార్చారని రాష్ట్ర వక్ఫ్‌బోర్డు ప్రభుత్వ సలహాదారు షరీఫ్, కమలాపురం శాసనసభ్యులు పుత్తా కృష్ణ చైతన్యరెడ్డిలు పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని హజ్‌హౌస్‌ను వారు పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు జిల్లావాసి ముఖ్యమంత్రిగా ఉండి ఉపముఖ్యమంత్రిగా మైనార్టీ మంత్రిగా కడప వాసి ఉన్న అంజద్‌బాష మైనార్టీలపై ప్రేమ ఉన్నట్లు నటించి వారిని వెన్నుపోటు పొడిచారన్నారు. కమలాపురం మాజీ ఎమ్మెల్యే జగన్ మేనమామ అయిన రవీంద్రనాథ్‌రెడ్డి కోవిడ్ సెంటర్‌గా పెట్టడం మంచిదేనని తరువాత దానిని దొంగలకు, అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మార్చారన్నారు. హజ్‌హౌస్ నుండి మక్కాకు పంపించేందుకు అనువైన ప్రదేశంగా ఎన్నుకొని నిర్మించడం జరిగిందన్నారు. మిగిలిన నెలలో పాఠశాలలు, కాలేజీ విద్యార్థినీలకు అభివృద్ధి ప్రణాళికలు నేర్పించేందుకు వీలుగా ఉండే దుకు ఉపయోగపడేదని పేర్కొన్నారు. హజ్‌హౌస్‌ను పూర్తిగా వైసీపీ ప్రభుత్వం నాశనం చేయడం జరిగిం దన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు పరిస్థితిని వివరించి హజ్‌హౌస్‌ను అభివృద్ధి పరిచేందుకు కృషి చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర దూదేకుల సంఘం నాయకులు మన్నూరు అక్బర్, అమీర్‌బాబు, నబీరసూల్, చెన్నూరు మండల మైనార్టీ నాయకులు షబ్బీర్ హుసేన్, యువ నాయకులు మన్సూర్ అహ్మద్, ఖాజాహుసేన్, జాకీర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇందిరెడ్డి శివారెడ్డి, కేసీ కెనాల్ డీసీ కమిటీ చైర్మన్ బుజ్జన్న, రాష్ట్ర నాయకులు మల్లికార్జునరెడ్డి, శ్రీలక్ష్మీ, మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ రామకోటిరెడ్డి, ముండ్ల శ్రీనివాసులురెడ్డి, మన్నె మోహన్‌రెడ్డి, ఆవుల పవన్‌కుమార్‌రెడ్డి, ఆకుల చలపతి, గోదెన శ్రీను, మణికంఠ, వేల్పుల సుబ్రమణ్యం, చెన్నూరు రాంప్రసాద్, చెన్నయ్య, మైనార్టీ నాయకులు, టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఫైలేరియా పరాన్నజీవుల వల్ల కలిగే అంటువ్యాధి

విశాలాంధ్ర–పులివెందుల: ఫైలేరియా అనేది పరాన్నజీవుల వల్ల కలిగే అంటువ్యాధి అని మలేరియా సబ్‌యూనిట్ అధికారి సిద్దయ్య అన్నారు. పులివెందుల అర్బన్ సాంఘిక సంక్షేమ శాఖ బాలికల కాలేజ్ వసతి గృహము లో గురువారం ఫైలేరియా వ్యాధి గురించి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు.కల్పించడమైనది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫైలేరియా అనేది పరాన్నజీవుల వల్ల కలిగే అంటువ్యాధి. ఇది ముఖ్యంగా ఫైలేరియా క్రిముల (ఫైలేరియల్ వర్మ్) ద్వారా సంభవిస్తుంది. వీటి సంక్రమణకు క్యూలెక్స్ దోమ కాటు వల్ల వస్తుందన్నారు. ఫైలేరియా వ్యాప్తి విధానం,దోమలు ఫైలేరియా లార్వాలను మానవ రక్తంలోకి ప్రవేశపెడతాయని తెలిపారు. లింఫ్ నాళాలు కదలకుండా చేసి అవయ వాలను పూతలా ఉబ్బించే స్థాయని దీని వలన చాలా పెద్దగా వాపు శారీరక బాధ లు కలుగుతాయన్నారు. రాత్రివేళలు ఎక్కువగా జ్వరం, చలి వణుకు,శరీర భాగాలలో స్వల్ప వాపు,ఒళ్లంతా నొప్పులు, తీవ్ర స్థాయిలో పదాలు చేతులు, గోళ్ళు, పెద్దగా మారడం, శరీర అవయవాలు స్థిరంగా పెద్దవిగా మారడం, దీర్ఘకాలం చికిత్స తీసుకోకపోతే ముందుగా నడవడం కూడా కష్టం అవుతుంది. . దోమల నియంత్రణ, పరిశుభ్రత, ముందస్తు ఔషధాల ద్వారా దీన్ని నివారిం చు కోవచ్చని సిద్దయ్య అన్నారు. కార్యక్రమములో వసతి గృహ సంక్షేమ అధికారి లక్ష్మి శైలజ పాల్గొన్నారు.

దరఖాస్తులు ఆహ్వానం

విశాలాంధ్ర–యర్రగుంట్ల : ఆర్థికంగా వెనుకబడిన తరగతుల వారికి స్వయం ఉపాధి కల్పించే నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీతో కూడిన ఆర్థిక సాయం అందించనున్న నేపథ్యంలో అర్హులు ఫిబ్రవరి 7వ తేదీ వరకు ఏపీఓబిఎంఎంఎస్ ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించిన వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి వెంకటరమణయ్య తెలిపారు.

సబ్సిడీ రుణాలకు దరఖాస్తు చేసుకోవాలి

విశాలాంధ్ర – జమ్మలమడుగు : చంద్రన్న స్వయం ఉపాధి పథకం కింద బిసి, ఈ డబ్ల్యూ ఎస్, కాపు బలిజ లకు 50% సబ్సిడీ రుణాలకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని జమ్మలమడుగు మండల పరిషత్ అభివృద్ధి అధికారి సయ్యద్ ఉన్నిసా ఒక ప్రకటనలో తెలిపారు. 2024 – 2025 సంవత్సరానికి జమ్మలమడుగు మండలం లోని ప్రజలు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన సబ్సిడీ రుణాలను ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. 60 సంవత్సరాలలోపు ఉన్నవారు ఓబిఎంఎంఎస్ పోర్టల్ ద్వారా ఫిబ్రవరి 7వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలని ఆమె తెలిపారు.

టెన్త్ విద్యార్థులకు మెటీరియల్ పంపిణీ

విశాలాంధ్ర–బ్రహ్మంగారిమఠం : మండలం పరిధిలో ఉన్న రేకలకుంట, పెద్దురాజుపల్లెలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు మెటీరియల్స్‌ను ప్రొద్దుటూరుకు చెందిన శ్రీపాద శ్రీ వల్లభ అక్షయ సేవాసమితి ఆధ్వర్యంలో "న్యూ మోడల్ టెస్ట్ పేపర్" బుక్స్ 80 మందికి పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు కొండల భరద్వాజ రెడ్డి మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలు దృష్టిలో ఉంచుకొని ప్రతి విద్యార్థి బాగా చదువుకొని ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని అన్నారు. అమ్మ సేవా సంస్థ అధ్యక్షులు వాగ్గాన శివ శంకర్ మాట్లాడుతూ దాతల సహకారంతో సేకరించిన న్యూ టెస్ట్ మోడల్ బుక్స్‌ను ప్రతి ఒక్క ఒక్కరు సద్వినియోగం చేసుకొని బాగా చదువుకొని మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, భాస్కర్ రెడ్డి, శశిధర్ తదితరులు పాల్గొన్నారు.

... కఠిన చర్యలు

(మొదటి పేజీ తరువాయి)

అందించాలని పోలీస్ సిబ్బందికి తెలియజేశారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై నిఘా ఉం చాలని తెలియజేశారు. ఎస్పీ వెంట డిఎస్పి వెంకటేశ్వర్లు, ఇన్స్పెక్టర్ దాదిరెడ్డి భాస్కర్ రెడ్డి, కమలాపురం సిఐరోషన్, తదితరులు ఉన్నారు.

అన్నమాచార్యులో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ అండ్ మిషన్ లెర్నింగ్‌పై వర్క్ షాప్

విశాలాంధ్ర - రాజంపేట: అన్నమాచార్య యూనివర్సిటీలో గురువారం ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ మరియు ఐబీఎం సంయుక్త ఆధ్వర్యంలో బీటెక్ మూడవ సంవత్సరం చదువు తున్న విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మిషన్ లర్నింగ్‌పై రెండు రోజులపాటు వర్క్ షాప్ నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ ఎం వి నారాయణ తెలిపారు. ఈ వర్క్ షాప్ కు ముఖ్య వక్తగా ఎడునెట్ ఐబీఎం స్కిల్ ట్రైనర్, గుంటూరు ఈ. నరేంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా నరేంద్ర మాట్లాడుతూ ప్రస్తుత యుగంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అనేది అనేక రంగాలలో విప్లవాత్మక మార్పులను తెచ్చిందని రాబోయే రోజుల్లో ఏఐ , మిషన్ లెర్నింగ్ మరియు డీప్ లర్నింగ్ వంటి టెక్నాలజీలు ప్రపంచాన్ని తీర్చిదిద్దే శక్తివంతమైన ఉపకరణాలుగా నిలుస్తాయన్నారు. విద్యార్థులకు ఏఐ అంటే ఏమిటి, దాని పునాదు లు, ప్రాముఖ్యత మరియు పరిశ్రమలలో దాని ఉపయోగాలను వివరించి అనలిటిక్స్, మోడల్స్ నిర్మాణం మరియు డేటా ప్రాసెసింగ్ ప్రాథమిక అంశాలను ప్రాక్టికల్ డెమో ద్వారా వివరించారు. ఏఐ రంగంలో ఉన్న ఉద్యోగ అవకాశాలు ప్రస్తుత పరిశ్రమ అవసరాలు తగిన సర్టిఫికేషన్ ల ప్రాముఖ్యతను గురించి తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ ఎం వి నారాయణ మాట్లాడుతూ "నేటి విద్యార్థులు రాబోయే ఏఐ టెక్నాలజీ ఆధారిత ప్రపంచానికి సిద్ధంగా ఉండాలి. ఈ తరహా వర్క్ షాప్ లు నైపుణ్యాల పెంపుదలతోపాటు వారి భవిష్యత్తుకు దారి దీపాలుగా నిలుస్తాయి" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎంఎల్ హెచ్ఓడి డాక్టర్ టి.హరికృష్ణ, కోఆర్డినేటర్ డాక్టర్ స్వర్ణ సురేఖ, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఖాతాదారుల శ్రేయస్సే లక్ష్యం: జీఎమ్

విశాలాంధ్ర- పులివెందుల: ఖాతాదారుల శ్రేయ స్సే కెనరా బ్యాంక్ ప్రధాన లక్ష్యమని ఆ బ్యాంక్ జనరల్ మేనేజరు పాండురంగ మితన్‌థయ్య అన్నారు. పులివెందుల పట్టణం లో అటు ఖాతాదారులు ఇటు బ్యాంక్ సిబ్బందికి ఎలాంటి ఇబ్బంది లేకుండా సేవలను సులభతరం చేసేందుకు బ్యాంక్‌ను మరింత విశాలంగా తీర్చిదిద్దారు. ఈ నేపథ్యంలో బ్యాంక్‌ను ప్రారంభించిన అనంతరం పలువురు పాత్రికేయులకు గిఫ్ట్ అందజేశారు. ఆ తర్వాత జనరల్ మేనేజరుతో పాటు అసిస్టెంటు జనరల్ మేనేజరు మురళీ మోహన్ (కడప రీజినల్ కార్యాలయం), చీఫ్ మేనేజరు క్రిష్ణ చైతన్య, సీనియర్ మేనేజరు శ్రీనివాస్ గజింగ్‌లు విలేకరులతో మాట్లాడుతూ ఖాతాదారులకు సత్వర సేవలు అందించడంలో తమ బ్యాంక్ ముందంజలో ఉందన్నారు. పంట రణాలు, డ్వాక్రా రుణాలు, విద్య, వ్యాపారం తదితర వాటిని అందజేస్తామన్నారు. అలాగే బీమా సౌకర్యం కూడా ఉందన్నారు. తమ బ్యాంక్ అందించే విశిష్ట సేవలను ఖాతా వినియోగదారులు, పౌరవరులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

స్వయం ఉపాధి ఋణాలకు ధరఖాస్తులు

విశాలాంధ్ర - జమ్మలమడుగు : జమ్మల మడుగు మునిసిపాలిటి పరిధిలోని బి.సి, కాపు (కాపు, బలిజ, ఒంటరి మరియు తెలగ) రెడ్డి, కమ్మ, క్షత్రియ, ఆర్య వైశ్య, ఇ.బి.సి మరియు బ్రాహ్మణ సామాజిక వర్గములకు చెంది బి.సి కార్పోరేషన్ ద్వారా సబ్సిడీతో కూడిన ఋణము పొందుటకు అర్హులైన వారు 30.01.2025 తేదీ నుండి 07.02.2025 తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని జమ్మల మడుగు మున్సిపల్ కమిషనర్ వెంకట్రామిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఏపిఓబిఎంఎంఎస్ వెబ్ సైటు ద్వారా ఆన్ లైన్ నందు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

మహాత్మ గాంధీకి ఘన నివాళులు

విశాలాంధ్ర- పోరుమామిళ్ల రూరల్ : జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భం గా పోరుమామిళ్లలోని గాంధీ సెంటర్లో వెలసి ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి పోరుమామిళ్ల మండల వైఎస్ ఎంపీపీ సి.భాష, జెడ్పిటిసి ముత్యాల ప్రసాద్, రవి ప్రకాష్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి జిల్లా ప్రచార అధ్యక్షులు రాజీవ్ భాషా, ఆర్గనైజింగ్ సెక్రటరీ రాళ్లపల్లి నరసింహులు, రంగసముద్రం వైస్ సర్పంచ్ రుద్రవరం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

OFFICE OF THE MYDUKUR MUNICIPALITY
NOTICE INVITING REQUEST FOR PROPOSAL

Rep : NO. 02/Mydukuru Municipality/2024-25 Dt: 30.1.2025

Request for proposal is invited from experienced consultants in similar nature for preperation of DPRs in Server Net work (RCC Storm Water Drains), CC Roads, BT Roads, Street Lights in Mydukur Municipality. The can apply for RFP Document by Submitting the Demand Draft of Rs. 5000/- drawn in favor of Commissioner, Mydukur Municipality. RFP Document Issuing date and end date 03.02.2025 at 11:00AM to 11.02.2025 at 3:00 P.M.
Last Date and time for receipt of Bids Dt: 11.02.2025 up to 4:00P.M
Conditions : 1) Consultant shoud be empaneied in any dept in any state. 2) The Commissioner, Mydukur Municipality have all powers to accept or reject the RFP.
For any other details contact the Commissioner, Mydukur Municipality. Contact No. 8008559302.
email: mpl.mydukur@gmail.com and the Assistant Engineer, Contact No. 9494516166.

Sd/- Commissioner, Mydukuru Municipality

మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించాలి

విశాలాంధ్ర - బద్వేలు : మహిళల ఆర్థిక అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని బద్వేల్ ఆర్డీవో చంద్రమోహన్ అన్నారు. గురువారం కమిషనర్ వాకమల్ల నరసింహా రెడ్డి ఆధ్వర్యంలో డ్వాక్రా మహిళలు ఏర్పాటు చేసిన మెప్మా బజార్ ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం ఏర్పాటుచేసిన ఇటువంటి కార్యక్రమాలను ప్రజలు ఆదరించి వాళ్ళ ఆర్థిక అభివృద్ధికి తోడ్పడాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ డ్వాక్రా మహిళలు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గీత కులాల షాప్ కోసం టెండర్ ప్రకటన

విశాలాంధ్ర - బద్వేలు : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2024-26 ఎక్సైజ్ పాలసీలో భాగంగా గీత కులాల కేటాయించిన 10 %మద్యం షాప్ లో భాగంగా బద్వేల్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని మున్సిపాలిటీకి ఒక్కసాపు కేటాయించడం జరిగిందని బద్వేల్ ఎక్స్చేంజ్ ఇన్స్పెక్టర్ సీతారామి రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ షాపు గీత కులాలలోని ఉప కులమైన ఈడిగ కులానికి కేటాయించడం జరిగింది. కడప జిల్లాలోని ఈడిగ కులానికి చెందిన వ్యక్తులు ఈనెల 5వ తేదీ సాయంత్రం ఐదు గంటల వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఈ షాప్ నకు సంబంధించి రెండు లక్షలు నాన్ రేపండ్ అప్లికేషన్ ఫీజు చెల్లించాలని లైసెన్స్ ఫీజు సాధారణ షాపుల కన్నా 50% మాత్రమే ఉంటుందని తెలిపారు. వివరాలకు బద్వేల్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ నందు సంప్రదించాలని కోరారు.

నేడు హసన్ దాదా ఉరుసు

విశాలాంధ్ర-రాయచోటి రూరల్ : అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటి పట్టణంలోని యూసుఫ్ షా ఖాదరి నగర్ లో వెలసిన 'హసన్ దాదా షావలి సాహెబ్ బాబా' ఈనెల 31 న గంధం, రేపు ఫిబ్రవరి 1 వ తేదీన ఉరుసు ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు దర్గా కమిటీ చైర్మన్ మహబూబ్ వలీ కుమారుడు ఎస్. మొహమ్మద్ షరీఫ్, వైస్ చైర్మన్ అన్నయ్య, సెక్రటరీ, జనరల్ సెక్రెటరీ హైదర్,ఆబిద్ లు గురువారం ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. మహనీయులు హసన్ దాదాతమ జీవితకాలంలో ఎన్నో మహిమలు చూపి యున్నారని, పట్టణంలోనే గాక ఇతర గ్రామాల్లో కూడా ప్రజలందరూ హసన్ దాదా ను ముక్కంటి స్వామిగా నేటికీ కొలుస్తున్నారని వారు చెప్పారు. ఈ ఉరుసు ఉత్సవాలలో శుక్రవారం గంధం నాడు దర్గాకు విచ్చేసిన భక్తులందరికీ భోజన ఏర్పాట్లు చేస్తామని చెప్పారు. శనివారం రాత్రి కర్ణాటక రాష్ట్రానికి చెందిన గొప్ప ఖవ్వాలి గాయని గాయకులు రఖిబ్ సుల్తాని, అర్షియనాజ్ లచే ఆధ్యాత్మికమైన సంగీత విభావరి ఉందని అన్నారు. ఈ కార్యక్రమానికి సంగీత, సాహిత్య కళా ప్రియులు అందరూ పాల్గొనాలని అన్నారు. ఈ సందర్భంగా వారు దర్గాలో మాట్లాడుతూఈ ఉత్సవాలను హిందూ ముస్లిం సోదరులందరూ కలిసి, మెలసి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్ వెంకటరమణ, షాహుల్ ఖాన్,నిజామ్ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడిగా సుబ్బారెడ్డి

విశాలాంధ్ర - బ్రహ్మంగారిమఠం : మైదుకూరు నియోజకవర్గంలో ఉన్న బ్రహ్మంగారిమఠం మండలం నుండి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడిగా నేలటూరు సుబ్బారెడ్డిని ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. గతంలో బ్రహ్మంగారిమఠం సోమిరెడ్డి పల్లె సహకార పరపతి సంఘం చైర్మన్‌గా పనిచేసే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడిగా తనను ఎంపిక చేసిన మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు, పోచంరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, కడప మేయర్ సురేష్‌బాబు, కడప పార్లమెంటు సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి వైసీపీ మాజీ ఎమ్మెల్యేలు ప్రజాప్రతినిధులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులుగా ఎంపిక చేసిన మాజీ మైదుకూరు శాసనసభ్యులు రఘురామిరెడ్డికి ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలను తెలిపారు. బ్రహ్మంగారి మఠం మండలంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జడ్పిటిసి సభ్యులు రామ గోవిందరెడ్డి, మండల అధ్యక్షులు వీర నారాయణరెడ్డి తో కలిసి పార్టీ కోసం పని చేస్తానన్నారు. జరగబోయే 2029 ఎన్నికల్లో పార్టీని ప్రతి గ్రామానికి తీసుకెళ్లి పార్లమెంట్ అసెంబ్లీ స్థానానికి పోటీ చేసే అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులకు పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
యోగివేమన యూనివర్శిటీ బ్రాంచ్(10109),
వేమనపురం , కడప

బంగారు నగల బహిరంగ వేలం ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి ప్రజానీకానికి పెండ్లిమర్రి మండలం, యోగివేమన యూనివర్శిటీ బ్రాంచ్, వేమనపురంలోని భారతీయ స్టేట్ బ్యాంక్ యొక్క శాఖ మేనేజర్ అయిన నేను తెలియజేయునది ఏమనగా పెద్దబాలుగాండ్ల తిరుపతయ్య, తండ్రి నరసింహులు, డోర్‌నెం. 3/155 రాచవారిపల్లి పోస్టు, గంగనపల్లి గ్రామం, పెండ్లిమర్రి మండలం, వైఎస్ఆర్ కడపజిల్లాకు చెందిన ఒక చైను మరియు రెండు కమ్మలు **12.40gr** తమ శాఖ నందు **17/254** పత్రం **గోల్డ్ లోన్ అకౌంట్ 43236249381 నెం.** గా తనఖా వుంచడమైనది. ఇందుకు గాను నలభైఎనిమిది వేల తొమ్మిది వందల తొంభైఐదు రూపాయలు రుణము పొంది ఉన్నాడు. సదరు వ్యక్తి సకాలంలో వడ్డీతో కలిపి డబ్బులు చెల్లించక పోవడంతో రూ.48,995/- అదనపు చార్జీలు వసూలు నిమిత్తం మా శాఖ నందు తనఖా పెట్టిన **12.40gr** ఒక చైను, రెండు కమ్మలును **03/02/ 2025** సోమవారం బహిరంగ వేలం వేసి వచ్చిన మొత్తాన్ని బ్యాంకులో జమ చేసుకోగలవారమని తెలియజేస్తున్నాం.
గమనిక: ఈ వేలం పాటను వాయిదా లేదా రద్దు చేయుటకు బ్యాంకు వారికి సర్వ హక్కులు కలవు.

సం/- బ్రాంచ్ మేనేజర్

OFFICE OF THE MYDUKUR MUNICIPALITY
NOTICE INVITING REQUEST FOR PROPOSAL

Rep : NO. 01/Mydukuru Municipality/2024-25 Dt: 30.1.2025

Request for proposal is invited from experienced consultants in similar nature for preperation of DPRs in Improvement of Water Supply Scheme in Mydukur Municipality under AMTUT-2.0. The can apply for RFP Document by sumitting the Demand Draft of Rs. 5000/- drawn in favor of Commissioner, Mydukur Municipality. RFP Document issuing date and end date. 03.02.2025 at 11:00A.M to 11.02.2025 at 3:00P.M.
Last Date and time for receipt of Bids Dt: 11.02.2025 up to 4:00P.M
Conditions : 1) Consultant shoud be empaneied in any dept in any state. 2) The Commissioner, Mydukur Municipality have all powers to accept or reject the RFP.
For any other details contact the Commissioner, Mydukur Municipality. Contact No. 8008559302.
email: mpl.mydukur@gmail.com and the Assistant Engineer, Contact No. 9494516166.

Sd/- Commissioner, Mydukuru Municipality

జింగి ఆన్లైన్ ఫుడ్ డెలివరీ సర్వీస్ యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-రాజంపేట: జింగి ఆన్లైన్ ఫుడ్ డెలివరీ యాప్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని జింగి యాప్ వ్యవస్థాపకులు మరియు సీఈఓ మురళీకృష్ణ తెలిపారు. బోయనపల్లిలో గురువారం చిక్ పేట్ డొన్నే బిరియాని రెస్టారెంట్ ప్రాంగణంలో మొట్టమొదటి సారిగా రాజంపేటలో జింగి ఆన్లైన్ ఫుడ్ డెలివరీ సర్వీస్ యాప్ ను ఆ సంస్థ సీ ఈ ఓ మురళీ కృష్ణ ప్రారంభించారు. మురళి కృష్ణ మాట్లాడుతూ జింగి ఫుడ్ డెలివరీ యాప్ ఏర్పాటు చేసి అన్ని సిటీలలో విజయవంతంగా నిర్వహించడం జరుగుతుందని, అదే విధంగా ఇక్కడ ఈ యాప్ ద్వారా రాజంపేట పట్టణం లోని అన్ని సేవలను ప్రజలు సద్వి నియోగం చేసుకోవాలని కోరారు. బ్రాంచ్ మేనేజర్ నాగేశ్వరరావు మాట్లాడుతూ ఇప్పుడున్న ఉరుకుల పరుగుల జీవితంలో ఈ ఫుడ్ డెలివరీ యాప్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ యాప్ ప్రత్యేకత ఫుడ్ డెలివరీ మాత్రమే కాక నిత్యవసర సరుకులు, మెడిసిన్, కాస్మోటిక్ ఇలా అన్నీ సకాలంలో డెలివరీ చేయటం తమ ప్రత్యేకతని, ఇటువంటి యాప్ రాజంపేట నియోజక వర్గంలో ఏర్పాటు చేయటం ఎంతో ఆనందమని అన్నారు. ఈ జింగి యాప్ ను రాజంపేట ప్రజలు సద్వినియోగం చేసుకొని ప్రోత్సహించాలన్నారు. అనంతరం యాప్ కరపత్రికలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జింగి యాప్ బ్రాంచ్ మేనేజర్ నగేష్ పాల్గొన్నారు.

సూక్ష్మ సాగు నీటి పథకంపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర – బద్వేలు : అగ్రికల్చర్ డివిజన్ పరిధిలోని రైతు సేవ కేంద్రాల సహాయకులకు ప్రాజెక్ట్ డైరెక్టర్ వెంకటేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో సూక్ష్మ నీటి సాగు పథకం పైన చింతల చెరువు రైతు సేవ కేంద్రం,బద్వేల్ మండలంలో డ్రిప్ రెజిస్ట్రేషన్స్ పథకం అమలు పైన అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయటం జరిగింది.ఈ కార్యక్రమం లో భాగంగా రైతు సేవ సిబ్బంది తప్పకుండ అవసరమైన ప్రతి రైతును డ్రిప్ కిందకి తీసుకురావాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తులో డ్రిప్ బిందు సేద్యాన్ని ప్రోత్సహిస్తుందని తెలిపారు.క్షేత్ర స్థాయిలో అమర్చబడిన డ్రిప్ సిస్టమ్, పరికరాలను సరైన పద్ధతిలో అమలు చేసారా అని చూసే బాధ్యత రైతు సేవ సిబ్బంది పైనఉందని తెలియచేసారు.ఈ కార్యక్రమంలో భాగంగా బద్వేల్ డివిజన్ నాగరాజు మాట్లాడుతూ డ్రిప్ వలన ప్రతి రైతు తన పంట ఉత్పాదకతను పెంపొందించొచ్చు అని తెలిపారు. ఉద్యాన అధికారి జయ భరత్ రెడ్డి మాట్లాడుతూ బోర్ వెల్ ఉన్న ప్రతి రైతును బిందు కింద రిజిస్టర్ చేస్తున్నామని, రైతు నాన్ సబ్సిడీ కట్టిన 15 రోజులలోపు డ్రిప్ పరికరాలు క్షేత్ర స్థాయిలో కూడా రైతు సేవా సిబ్బందికి డ్రిప్ పైనా వెంకట సుబ్బారెడ్డి ప్రతి పంటలో అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో బద్వేల్ అగ్రి డివిజన్ పరిధిలో నీ రైతు సేవా సిబ్బంది,ఎంఐ ఇంజనీర్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

రాచమల్లుకు మాతృవియోగం



విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: మాజీ ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్ రెడ్డి తల్లి రాచమల్లు మునిరత్నమ్మ(82) కన్ను మూశారు. హైదరాబాద్‌లో పెద్ద కుమారుడు కిరణ్ రెడ్డి ఇంట్లో ఉండగా గురువారం ఉదయం ఆమె అస్వస్థతకు గురి అయ్యారు. ఈ క్రమంలో ఆసుపత్రికి వెళ్తుండగా మార్గ మధ్యలో చనిపోయారు. హైదరాబాద్ నుండి ప్రొద్దుటూరుకు ఆమె భౌతిక కాయాన్ని తీసుకొచ్చారు. శనివారం ఉదయం 9గంటలకు పెన్నా నది తీరాన ఉన్న పద్మశాలీయ స్మశానవాటికలో అంత్యక్రియలు నిర్వహిస్తున్నట్లు కుటుంబసభ్యులు తెలిపారు.

మానవ తప్పిదాల వలనే రోడ్డు ప్రమాదాలు

ఎంవిఐ వినోద్ కుమార్

విశాలాంధ్ర-రాజంపేట: మానవ తప్పిదాల వల్లనే అధిక సంఖ్యలో రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ బి.వినోద్ కుమార్ తెలిపారు. 36వ జాతీయ రహదారి భద్రత వారోత్సవాలలో కార్యక్రమంలో భాగంగా గురువారం ఎం వి ఐ కార్యాలయం వద్ద ఆటో డ్రైవర్లు, వాహన చోదకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంవిఐ వినోద్ కుమార్ మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కారులో ప్రయాణించే వారు సీటు బెల్టు ధరించాలని, సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపరాదని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని సూచించారు. తల్లిదండ్రులు చిన్న పిల్లలకు ద్విచక్ర వాహనాలు ఇవ్వడం వలన అనేక ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని అన్నారు. వాహన చోదకులు ముఖ్యంగా యువత రోడ్డు ప్రమాదాల పట్ల అవగాహన కలిగి మసలుకోవాలని సూచించారు. ప్రయాణికులు సురక్షితంగా తమ స్వస్థానాలకు చేరాలంటే డ్రైవర్లు ఆరోగ్యంగా ఉండాలని, ముఖ్యంగా దృష్టిలోపం లేకుండా చూసుకోవాలని అన్నారు. తరచూ నేత్ర పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. అనంతరం లయన్స్ క్లబ్ ఆఫ్ రాజంపేట ఆధ్వర్యంలో డ్రైవర్లకు ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించి డ్రైవర్లకు కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. లయన్స్ క్లబ్ చైర్మన్ పోతుగుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం శుభపరిణామమని, రోడ్డు ప్రమాదాల నివారణకు తమ సంస్థ సదా ముందుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు వై.సుబ్రహ్మణ్యం రాజు, సిహెచ్ నరసింహ, రీజనల్ చైర్మన్ ఎస్.వి.రమణ, జిల్లా చైర్మన్ టి.లక్ష్మీనారాయణ, చంద్ర నాయుడు, కే. ఎస్ నరసింహ, పారామెడికల్ అధికారి చంద్రశేఖర్ రెడ్డి, కంటి వైద్యులు, ఆటోడ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

కుష్ఠురహిత సమాజం నిర్మిద్దాం

విశాలాంధ్ర- పీలేరు : మనందరం సమిష్టి బాధ్యత వహించి గాంధీజీ కలలుగన్న కుష్ఠురహిత సమాజం నిర్మిద్దాం అని డా: రమేష్ రెడ్డి మరియూ సర్పంచ్ కొండయ్య నాయుడు సంయుక్తంగా ప్రజలకు పిలుపు నిచ్చారు. కుష్ఠువ్యాధి వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మేల్లచెరువు సర్పంచి అధ్యక్షతన చిపాటివారిపల్లెలో కార్యక్రమ నిర్వాహణలో పి.హెచ్.సి. తలుపుల ప్రధాన వైద్యాధికారి డా: రమేష్ రెడ్డి ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. కుష్టు ఏదశలో ఉన్న యం.డి.టి చికిత్స విధానములో నయమవుతుందని డా: రమేష్ రెడ్డి ప్రజలకు తెలిపి,కుష్టు రహిత సమాజం కోసం కృషి చేస్తామని,ప్రజలతో డా: రమేష్ రెడ్డి ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో సర్పంచ్ కొండయ్యా నాయుడు, హెల్త్ ఎడ్యుకేటర్ కొండయ్య, పర్యవేక్షకులు కృష్ణయ్య, ఏయన్ యం నాగవేణి, రత్నం, సి. హెచ్. ఓ. కుముదా,సుధా,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రథమ చికిత్సా కేంద్రాలు తనిఖీ

విశాలాంధ్ర-యర్రగుంట్ల : పట్టణంలోని ఆర్ఎంపీ వైద్యులు నడుపుతున్న ప్రథమ చికిత్సా కేంద్రాలును గురువారం స్థానిక అర్బన్ మెడికల్ ఆఫీసర్ డా.శ్రీనాథరెడ్డి బృందం తనిఖీ చేశారు. నిబంధనల మేరకు ఆర్ఎంపీ వైద్యులు వ్యవహరించాలని ఇంజక్షన్లు వేయడం, సెలైన్ బాటిళ్లు ఎక్కించడం వంటి కార్యకలాపాలు నిర్వహించరాదని సూచించారు. నిబంధనలకు వ్యతిరేకంగా మందులు నిల్వ ఉంచినా, ప్రజలకు ఇచ్చినా కఠిన చర్యలు తప్పవని ఇకపై ఆకస్మిక తనిఖీలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. ఈ సందర్భంగా శ్రీనాథరెడ్డి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్, డీఎంఅండ్‌హెచ్ఓ ఆదేశానుసారం తనిఖీలు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పీహెచ్‌సీ సూపర్‌వైజర్ ఓబులేసు కూడా పాల్గొన్నారు.

క్రీడాకారిణికి ఎంపీ అవినాష్ రెడ్డి ఆర్థిక సాయం

విశాలాంధ్ర - బ్రహ్మంగారి మఠం : మండల కేంద్రము పరిధిలో ఉన్న బాలికల ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతూ ఇటీవల క్రీడారంగంలో పోటీపడి జాతీయస్థాయి గోల్డ్ మెడల్స్ సాధించి నేపాల్‌లో జంపింగ్ రోఫ్ ఛాంపియన్ షిప్ 2025 పోటీలో ఎంపికై బంగారు పతకాన్ని సాధించడం జరిగింది. ఇప్పుడు అంతర్జాతీయ స్థాయిలో జపాన్‌లో జరగబోయే క్రీడారంగ పోటీలలో పాల్గొనేందుకు అందరి సహాయ సహకారాలతో పాటు ఆర్థికంగా బాలికను ప్రోత్సహించడంతో అందులో భాగంగానే బ్రహ్మంగారిమఠం చెందిన వైసీపీ నాయకులు శ్యాంసుందర్ రెడ్డి కడప పార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన బాలికను అభినందించి ఆర్థిక సాయం ప్రయాణం ఖర్చుకు 50 వేల రూపాయలను అందించారు. అనంతరం ఉపాధ్యాయులను అభినందించారు. అలాగే ఇలాంటి ఎన్నో పథకాలు తేవాలని చదువుతో పాటు క్రీడా రంగాల్లో కూడా బాలికలు పోటీపడి కడప జిల్లాకు బ్రహ్మంగారి మఠం మండలానికి మండలంలో ఉన్న బాలికల ఉన్నత పాఠశాల మంచి పేరు ప్రఖ్యాతలు సాధించాలని అంతర్జాతీయ స్థాయిలో పోటీపడడం అభినందనీయం ఉందని వారి కుటుంబ సభ్యులను కూడా అభినందించారు. పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు లెక్కల కొండారెడ్డి అభినందించి బాలికను ప్రోత్సహించడం అభినందనీయంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి పుల్లయ్య, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు గండి సునీల్ కుమార్, ఉపాధ్యాయులు, బాలికల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

బాల్యవివాహాల రహిత...

(మొదటి పేజీ తరువాయి) శిశు సంక్షేమ శాఖ అధికారులు, సిబ్బంది చిత్తశుద్ధితో కృషి చేయాలన్నారు. జిల్లాలో అంగన్వాడి సేవలను మరింత పటిష్టవంతంగా నిర్వహించాలని చెప్పారు. కిశోర్ వికాసం కార్యక్రమానికి సంబంధించి అంగన్వాడి, పాఠశాలలు, కాలేజీలలో సఖి గ్రూపులను, యువ గ్రూపులను ఏర్పాటు చేసి వారంలో ఒకరోజు గ్రూపులతో సమావేశాలు నిర్వహించాలని సూచించారు. అంగన్వాడి కేంద్రాలలో మౌలిక వసతుల కల్పనలో భాగంగా బాత్రూములు, నీళ్ల సదుపాయం, విద్యుత్తు, ఇతర సదుపాయాలు సమీక్షించి తగు సూచనలు జారీ చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో బాల్య వివాహాలను కట్టడి చేసేందుకు జిల్లాలో పటిష్టమైన చర్యలు చేపడుతున్నట్లు ప్రత్యేక అధికారికి వివరించారు. సమాజ పరమైన సమస్యలు ఉన్నప్పటికీ సామాజిక బాధ్యతలో ఉన్నటువంటి సర్పంచ్, గ్రామ పెద్దలు, బాల్య వివాహ నిషేధ కమిటీల ద్వారా అవగాహన కల్పిస్తూ బాల్య వివాహాల వ్యవస్థను నిర్మూలించేందుకు కృషి చేయాలన్నారు. అనంతరం సమావేశం ప్రారంభంలో జిల్లాకు మొదటిసారిగా విచ్చేసిన జిల్లా ప్రత్యేక అధికారి సూర్యకుమారికి కలెక్టర్ స్వాగతం పలికి పుష్పగుచ్చం అందజేశారు. ఈ సమావేశంలో మదనపల్లె, రాజంపేట సబ్ కలెక్టర్లు మేఘస్వరూప్, నైదియాదేవి, ఐసిడిఎస్ కర్నూలు రీజనల్ జాయింట్ డైరెక్టర్, జిల్లా ఐసిడిఎస్ అధికారిణి, జి ఎస్ డబ్ల్యూ ఎస్ అధికారి, ఐసిడిఎస్ సిడిపిఓలు, సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

వ్యాధులపై అవగాహన కార్యక్రమం

విశాలాంధ్ర - బద్వేలు : ప్రపంచ నెగ్లెక్టెడ్ ట్రోపికల్ వ్యాధులపై, ముఖ్యంగా ఫైలేరియా వ్యాధి గురించి, గ్రామ సచివాలయం, వల్లెల వారిపల్లి, బద్వేల్ టౌన్, మున్సిపాలిటీ పరిధిలోని డా.బిఆర్ అంబేద్కర్, మహిళా గురుకుల పాఠశాల, కళాశాల యందు గురువారం ఫైలేరియా వ్యాధిపై సబ్ - యూనిట్, ఆఫీసర్, టి. నరసింహ రెడ్డి, గ్రామ ప్రజలకు, విద్యార్థినులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రజలు అందరు కూడా దోమకాటుకు గురికాకుండా, జాగ్రత్త వహించి, అన్ని రకాల కీటక జనిత వ్యాదులకు గురికాకుండా వుండాలని సూచించారు. ముఖ్యంగా, మలేరియా, ఫైలేరియా డెంగ్యూ, చికున్ గునియా, మెదడు వాపు జ్వరము, అన్నిరకాల కీటక జనిత వ్యాదులు అన్నిటికీ కారణము, దోమలు అని, దోమలను నియంత్రించడంలో ప్రజల అందరి భాగస్వామ్యము అవసరమన్నారు. మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా స్పర్శ కార్యక్రమం నిర్వహించారు. ఈ రోజు నుండి 30.01. 2025 నుండి 13.02.2025,వరకు లెప్రసి సర్వే నిర్వహించి, ప్రతి ఆశా కార్యకర్త, ఎవరికైనా స్పర్శ లేని రాగి రంగు కలిగిన మచ్చలు ఉంటే గుర్తించి వారికి లెప్రసి, పరీక్షలు నిర్వహించి వారికి ఎండిటీ మందులు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ వి.శివరామి రెడ్డి, అంబేత్కర్ మహిళా గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ వి. సునిత, ఏఎన్ఎం ఈశ్వరమ్మ, పాల్గొన్నారు.

ఎన్టీఆర్ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర - కలికిరి: ఎన్టీఆర్ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవ్వాలని అన్నమయ్య జిల్లా ఎన్టీఆర్ వైద్య సేవల కోఆర్డినేటర్ డాక్టర్ లోకవర్ధన్ అన్నారు. గురువారం కలికిరి మండలం మెడికుర్తి పి. హెచ్. సి. పరిధిలోని కలికిరి 1 లోని షాదిమహల్ ఆవాసం లో నిర్వహిస్తున్న 104 వైద్య సేవలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా డాక్టర్ లోకవర్ధన్ మాట్లాడుతూ.. ముఖ్యం గా ప్రభుత్వం దీర్ఘాకాలిక రోగులకు నెలకు సరిపడా మందులు ఈ 104 సేవలలో అందిస్తూ మరియు మినీ ప్రాధమిక సంచార ఆరోగ్య కేంద్రం గా సేవలను అందించడానికి గాను అన్నిరకాల మందులు మరియు ఈ. సి. జి. సౌకర్యం కూడా ఈ వాహనం లో ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. ఈ వాహనాలలో మరిన్ని వైద్య సేవలు అనగా రక్తపరీక్షలు, మూత్ర పరీక్షలు చేసే విదంగా ప్రణాళికలు చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ కావ్య గంధ ,మరియు హెల్త్ ఏద్యుకేటర్ మహమ్మద్ రఫీ, టి. బి. పర్యవేక్షకులు నాగిరెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

ఏపీ వైద్య సేవల్లో కడప జిల్లా ఎ-గ్రేడ్

జిల్లా వైద్యాధికారి డాక్టర్ కె. నాగరాజు

విశాలాంధ్ర-కడప : ఆంధ్ర రాష్ట్రంలోనే వైద్యసేవలల్లో కడప జిల్లా ఎ-గ్రేడ్ వచ్చిందని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. నాగరాజు పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ ప్రతి నెల ప్రగతి నివేదికలో భాగంగా డిసెంబర్ మాసంలో సంస్థాగత డెలివరీలు, ఇన్ పేషెంట్, అవుట్ పేషెంట్ తాత్కాలిక పద్ధతులలో ఐయుసిడి (కాపర్.టి)లకు సంబంధించి ప్రజలకు మెరుగైన, సరియైన సమయంలో వైద్య ఆరోగ్య సేవలు అందించడంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే కడప జిల్లా ర్యాంకింగ్‌లో ఎ-గ్రేడ్ ప్రధమ స్థానమును దక్కించుకున్నదని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె.నాగరాజు ఒక ప్రకటనలో తెలియజేశారు. కావున కడప జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులందరికి అభినందనలు తెలుపుతూ,ఎప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు సరైన సమయంలో అందించి ప్రగతి స్థానములో ఎప్పుడు ముందంజలో ఉండవలెనని వైద్యాధికారులందరికి తెలిపారు.

ప్రజల సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్ : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: కడప నగరం లోని ప్రజా సమస్యల పరిష్కారం కొరకు. ప్రజా దర్బార్ ను ఏర్పాటు చేస్తామని కడపఎమ్మెల్యే , ప్రభుత్వ విప్ మాధవి రెడ్డి, పోలిట్ బ్యూరో సభ్యులు తెలుగు దేశం పార్టీ కడప జిల్లా ఇన్చార్జి రెడ్డప్ప గారి శ్రీనివాసులు రెడ్డి అన్నారు. గురువారం ప్రజా దర్బార్ అనంతరం వారు మాట్లాడుతూ నగరంలో ఉన్నటువంటి సమస్యలు ప్రజల నుండి వచ్చిన వినతులను స్వీకరించి సంబం ధిత అధికారులకు జారీచేసి సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్క రించేందుకు అధికారులకు పంపుతున్నామని తెలిపారు. కడప నియోజకవర్గంలో ఉన్నటువంటి ప్రజా సమస్యలు కొరకు ప్రతి గురువారము ప్రజా దర్బార్ ను ఏర్పాటు చేశామని తెలిపారు. అంతేకాకుండా డివిజన్లలో తిరిగేటప్పుడు వచ్చినటు వంటి విన తులను కూడా సంబంధిత అధికారులకు జారీచేసి సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటు న్నామని తెలిపారు.

మహాత్మునికి ఘననివాళులు

విశాలాంధ్ర - ఖాజీపేట: మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని బస్టాండు కూడలిలో గల కూడా మహాత్మా గాంధీ విగ్రహానికి ఖాజీపేట టిడిపి మండల నాయకుల ఆధ్వర్యంలో గురువారం పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కేసీ కెనాల్ డిస్ట్రి బ్యూటరీ వైస్ చైర్మన్ నంద్యాల సుబ్బయ్య, ఎంపీటీసీ దుగ్గిరెడ్డి చంద్ర భాస్కర్ రెడ్డి, ఇరగంరెడ్డి ప్రతాపరెడ్డి, సుంకు సత్యనారాయణ, నాగపట్నం రామసుబ్బయ్య, కృష్ణ చైతన్యరెడ్డి, టి.రమేష్‌నాయుడు పాల్గొన్నారు.

మనిషికి పునర్జన్మనిచ్చేది రక్తదానం : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : అన్ని దానాల్లో కన్నా రక్తదానం గొప్పది,మనిషికి తిరిగి పునర్జన్మ ప్రసాదించేది రక్తమే అని కూటమి ఎమ్మెల్యే అరవ శ్రీధర్ పేర్కొన్నారు. శ్రీసాయి డిగ్రీ కళాశాల యాజమాన్యం ఆధ్వర్యంలో చేపట్టిన రక్తదానం శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మనిషికి కళ్లు ఎంత ప్రయోజనమో అంతకంటే ప్రధానమైనది రక్తం. రక్త దాతలే ప్రాణదాతలు, వారి నుంచి తీసుకునే రక్తం నిండు ప్రాణాలను కాపాడుతుందన్నారు. ప్రతి ఒక్కరూ సేవాత్తత్పరత కలిగి ఉండాలన్నారు. అన్నదానం ఒక పూట తృప్తినిస్తే రక్తదానం జీవితాంతం తృప్తినిస్తుందన్నారు. రక్తదానం వలన రోగ నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. ప్రిన్సిపాల్ ముత్యాల పెంచలయ్య మాట్లాడుతూ ప్రతి సంవత్సరం రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తున్నామన్నారు. అందులో భాగంగానే గురువారం రక్తదాన శిబిరం చేపట్టామన్నారు. ప్రతి మనిషి శరీరంలో దాదాపు 5 నుంచి 6 లీటర్లు రక్తం ఉంటుందన్నారు. మానవుడు ఆరోగ్యంగా జీవించడానికి 3.3.5 లీటర్ల రక్తం మాత్రమే అవసరం అన్నారు. ఈ సృష్టిలో కృత్రిమంగా తయారు చేయలేనిది రక్తం మాత్రమే అన్నారు.18 నుంచి 60 సంవత్సరాలు వయసు ఉన్న వారు, 45 కెజీలు బరువు ఉన్న వారు రక్తదానం చేయవచ్చన్నారు. జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర మాట్లాడుతూ శరీరంలో హిమోగ్లోబిన్ 12.5 గ్రాములు, ఉష్ణోగ్రత 37.5 డిగ్రీల సెంటిగ్రేడ్, నాడి రేటు నిమిషానికి 70-80 కొట్టుకునే వారు రక్త దానం చేయడానికి అర్హులు అన్నారు. ప్రతి వ్యక్తి మూడు నెలలకొకసారి రక్తదానం చేయవచ్చున్నారు. డైరెక్టర్ పి శ్రీనివాసులు మాట్లాడుతూ రక్తం తయారు చేసేది కాదు, దాతల ద్వారా మాత్రమే దొరుకుతుందన్నారు. రక్తదానం చేసిన విద్యార్థులను ఎమ్మెల్యే అబినందించారు. కాలేజి యాజమాన్యం ఎమ్మెల్యేకి శాలువా కప్పి ఘనంగా సన్మానించి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం అడపాల శివకుమార్, విద్యార్థులు, తిరుపతి రక్షిత బ్లడ్ బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్రాన్ని అధోగతిపాలు చేస్తున్న సీఎం చంద్రబాబు

- వైసీపీ రీజనల్ కో ఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

విశాలాంధ్ర-రాయచోటి: సీఎం చంద్రబాబు రాష్ట్రాన్ని అధోగతి పాలు చేస్తున్నారని మాజీ మంత్రి, వైఎస్ఆర్ సిపి రీజనల్ కో ఆర్డినేట ర్ పెద్దిరెడ్డి రామచంద్రా౽ ఒడ్డి అన్నారు. గురువారం రాయచోటిలోని దశరథరామిరెడ్డి కళ్యాణమండపంలో వైఎస్ఆర్సిపి అన్నమయ్య జిల్లా రీజనల్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగన్ హయాంలో కరోనా విపత్కర పరిస్థితుల్లోనూ సంక్షేమ పథకాలను కొనసాగించారన్నారు. అందరికీ సంక్షేమ ఫలాలు అంది అన్నివర్గాల ప్రజలు సంతోషంగా వుండేవారన్నారు. కూటమి ప్రభుత్వం లో ఏడు నెలల పాలనలోనే రూ 1.20 లక్షల కోట్లను అప్పులు చేశారని ఆయన మండిపడ్డారు. రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది పెన్షన్లను తొలగించారన్నారు. 16వేల కోట్ల విద్యుత్ చార్జీల భారాన్ని ప్రజలపై మోపారన్నారు. జగన్ సీఎం అయితే మా దెబ్బ ఏంటో రుచి చూపిస్తామన్నారు. ప్రతి కార్యకర్తకు గుర్తింపు, విలువ ఉంటుందని జగన్ ను మరోసారి ముఖ్యమంత్రి చేసుకునేం దుకు ప్రతి ఒక్కరూ సైనికులుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్‌రెడ్డి, రెడ్డెప్పగారి రమేష్ కుమార్ రెడ్డి ,ఆకేపాటి అమరనాథ రెడ్డి, : కొరముట్ల శ్రీనివాసులు ,నిస్సార్ అహమ్మద్, ఎంఎల్ సి రమేష్ యాదవ్ పాల్గొన్నారు.

కాంగ్రేస్ పార్టీలోని అన్ని కమిటీలు రద్దు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా గత నెలల క్రితం అనగా జూన్ 20, 2024 వరకు ఉన్న కమిటీలను రద్దు చేస్తూ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి నిర్ణయం తీసుకున్నారని నియోజకవర్గ కో ఆర్డినేటర్ ఎస్.ఇర్ఫాన్ బాష ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సంధర్భంగా ప్రొద్దుటూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి త్వరలోనే నూతన కమిటీలు ఏర్పాటుచేస్తామని, నూతన కార్యవర్గ నాయకుల పేర్లను డీసీసీ అధ్యక్షురాలు విజయజ్యోతి ద్వారా తాను కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి సిఫారసు చేసినట్లు తెలిపారు. నూతన కమిటీలు ఏర్పాటు అయ్యేంతవరకు కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్న వారు ఎవరైనా పత్రిక సమావేశాలు నిర్వహిస్తే అవి వ్యక్తిగతమే కానీ కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి సంబంధం లేదని తెలిపారు.

మహాత్మా గాంధీ అడుగుజాడల్లో నడవాలి

రాజంపేట మండల కో ఆప్షన్ నెంబర్ సయ్యద్ గౌస్ బాషా

విశాలాంధ్ర -రాజంపేట: సర్వమత సమానత్వం, శాంతి ,మానవతావాదం, సత్యం, న్యాయం ,అహింస ,లాంటి వి మహాత్మా గాంధీ నమ్మిన మరియు చూపిన ఆదర్శ బాటలో అందరూ నడవాలని స్థానిక మండల కో ఆప్షన్ మెంబర్ సయ్యద్ గౌస్ భాష గురువారం పేర్కొన్నారు. గురువారం రాజంపేట గవర్నమెంట్ ఉర్దూ జూనియర్ కాలేజీలో ఎంపీజే(మూమెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్) ఏర్పాటుచేసిన మహాత్మా గాంధీ వర్ధంతి కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఫస్ట్ వార్డ్ స్కూల్ హెచ్ఎం నాగజ్యోతి మాట్లాడుతూ జనవరి 30వ తేదీ నా అమరవీరుల దినోత్సవం జరుపుకుంటున్నామని ఎందరో మహనీయుల త్యాగ ఫలితంగా ఈరోజు స్వాతంత్రం మనకు లభించిందని తెలిపారు .మన జాతిపిత చూపిన ఆదర్శాలను విద్యార్థులు విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు బాగా చదువుకొని దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. రిటైర్డ్ టీచర్ అస్లాం గాంధీజీ పేరుతో ఉన్న పాటలన్నీ పాడి వినిపించారు. ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ ఉర్దూ కాలేజ్ లెక్చరర్ సాదిక్ అడ్వకేట్ ముజఫర్ అహ్మద్ ఎంపీజే నాయకులు పి. మోసిన్ ఖాన్, ఈ నాయ తుల్లా, కరీం, షేక్ నిస్సార్ ,షేక్ షాహిద్, అజ్మీ, ఇలియాజ్, గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ విద్యార్థులు, 1వ వార్డు స్కూల్ విద్యార్థులు తదితరులు పాల్గొని మహాత్మా గాంధీ గారికి నివాళులు అర్పించారు.

ప్రభుత్వ సలహాదారులు షరీఫ్‌ను కలిసిన ముక్తియార్

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: కడప జిల్లా హజ్ హౌస్ పరిశీలనకు వచ్చిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనారిటి సంబంధాల సలహాదారులు ఎం.ఏ షరీఫ్‌ను మాజీ మున్సిపల్ చైర్మెన్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వీఎస్ ముక్తియార్ కలిశారు. ఈ సంధర్భంగా ఆయనకు పూల బొకే అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. గత వైసీపీ ప్రభుత్వం హజ్ హౌస్‌ను ధ్వంసం చేసే కుట్రలు పన్ని మనుగడలో లేకుండా చేశారని, ఆ కుట్ర వివరాలను వివరించి త్వరగా పూర్తి చేయాలని కోరారు. హజ్ హౌస్‌ను మనుగడలోకి తెచ్చి రాయలసీమ లోని ముస్లిం సోదర, సోదరీమణులకు హజ్ యాత్రకు వెళ్లడానికి అన్ని సౌకర్యాలను కల్పించాలని కోరారు.

మహాత్మా గాంధీకి ఘననివాళులు

విశాలాంధ్ర - ఖాజీపేట : జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా స్థానిక బస్టాండ్ కూడలి నందుగల గాంధీ విగ్రహానికి మండల కాంగ్రెస్ నాయకులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య పోరాటంలో గాని స్వాతంత్రం రావడంలో గాని మహాత్మా గాంధీ పాత్ర కీలకమైందని, స్వాతంత్ర ఉద్యమ సమయంలో విదేశీ వస్త్రాలను బహిష్కరించి స్వదేశీ వస్త్రాలను, వస్తువులోనూ వాడాలని సూచించిన వ్యక్తి అని, కులాలకు మతాలకు అతీతంగా ప్రజలు జీవనం సాగించాలని, ప్రతి ఒక్క వ్యక్తి స్వేచ్ఛ స్వాతంత్రంతో ఉన్నప్పుడే దేశానికి స్వాతంత్రం వచ్చినట్టు అని భావించిన వ్యక్తి మహాత్మా గాంధీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ చైర్మన్ గున్నంపాటి వెంకట రమణ, డాక్టర్ ఫయాజ్, హాజీ గౌస్, షేక్ ఇస్మాయిల్, షేక్ ఇంతియాజుద్దీన్ పాల్గొన్నారు.

పోరుమామిళ్ల రూరల్‌లో: మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా స్థానిక పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ సుధాకర్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ఈవో రవిశంకర్ రెడ్డి, నాలుగవ సచివాలయ సెక్రెటరీ రామసుబ్బయ్య, సచివాలయ ఏ ఈ రమేష్, వార్డ్ మెంబర్ షరీఫ్, బిల్ కలెక్టర్ నరసింహులు, నీటి సంఘ చైర్మన్ తోట వెంకటయ్య, ధర్వేశ్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

ట్రాక్టర్‌ను ఢీకొన్న బొలెరో.. వ్యక్తి మృతి

విశాలాంధ్ర - ఖాజీపేట : ఖాజీపేట మం డల పరిధి లోని ఆంజనేయులు కొట్టాల సమీపం లో గురువారం ఏపీ21 టిసి 1231 నెంబర్ గల బొలెరో వాహనం వెనుక వైపు నుంచి ట్రాక్టర్ ను ఢీకొన్న సంఘటనలో బత్తిని హరికృష్ణ(26) వ్యక్తి మృతి చెందినట్లు సిఐ మోహన్ తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం ఖాజీపేట వైపు నుండి బొలెరో వాహనం చికెన్ వేస్ట్ లోడ్ చేసుకుని బద్వేల్ వైపు వెళుతూ మార్గమధ్యమంలో బద్వేల్ వైపుకు వెళుతున్న ట్రాక్టర ను వెనుకవైపు ఢీకొన్నదని జరిగిన ప్రమాదంలో సంధ్యాల జిల్లా గడివేముల మండలం తిరుపాడు గ్రామానికి చెందిన బత్తిని హరికృష్ణ (26) అక్కడికక్కడే మరణించినట్లు తెలిపారు. జరిగిన ప్రమాదం గురించి తెలుసుకున్న స్థానిక పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించడంతో పాటు పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు తెలిపారు.

లారీ, టిప్పర్ ఢీకొని డ్రైవర్ మృతి

విశాలాంధ్ర - ముద్దనూరు : ముద్దనూరు తాడిపత్రి రోడ్ లో నిత్యం ప్రమాదాలు జరిగి వాహనదారులు ప్రాణాలు కోల్పోతున్నారు. కాగా లారీ, టిప్పర్ ఢీకొని డ్రైవర్ మృతి చెందిన ఘటన గురువారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం అలిదినె గ్రామా నికి చెందిన బాలిరెడ్డి నాగసుబ్బారెడ్డి (36) తాడిపత్రి నుండి నాపరాళ్ళ లోడుతో యర్రగుంట్ల కు వెళుతుండగా రోడ్ పనులు చేస్తున్న టిప్పర్ ఎదురుగ వస్తుండగా రెండు వాహనాలు ఢీకొని లారీ డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందగా టిప్పర్ డ్రైవర్ స్వల్పగాయాలు అయ్యాయని తెలిపారు. ముద్దనూరు తాడిపత్రి రోడులో నిత్యం వాహనాల రద్దీ విపరీతంగా ఉంటుంది, రోడ్ పనులు జరుగుతుండం తో నిత్యం ఏదోఒక ప్రమాదాలు జరగడంతో ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారు, తొందరగా రోడ్ పనులు పూర్తి చేయాలి వాహనదారులు వాపోతున్నారు.

వైవియు మహిళా విభాగ సమన్వయకర్తల నియామకం

విశాలాంధ్ర- కడప వైవీయూ : యోగివేమన విశ్వవిద్యాలయం మహిళా సెల్ సమన్వయకర్తలు, సభ్యులను నూతనంగా నియామకం చేశారు. వైస్-ఛాన్సలర్ ప్రొ.కె.కృష్ణా రెడ్డి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి.పద్మ కాపీ, ప్రిన్సిపల్ ఎస్.రఘునాథరెడ్డి నియామకపు ఉత్తర్వుల కాపిని నూతన కమిటీకి అందజేశారు. కో-ఆర్డినేటర్ గా మైక్రో బయాలజీ విభాగం ప్రొఫెసర్ డి.విజయలక్ష్మి, కో కో- ఆర్డినేటర్ గా అప్లైడ్ మ్యాథమెటిక్స్ విభాగం ప్రొఫెసర్. ఎల్. మాధవి, సభ్యులుగా జెనెటిక్స్ జెనోమిక్స్ విభాగం డాక్టర్. పి. ఉస్మాన్ బాషా, అసోసియేట్ ప్రొఫెసర్, జంతుశాస్త్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్, డా. వి.అను ప్రసన్న, ఎస్టాబ్లిష్‌మెంట్ విభాగం సూపరింటెం డెంట్ ఎన్. సుమల త, అసిస్టెంట్ బి.ఎం. ఖాజా మొయినుద్దీన్, విద్యార్థి ప్రతినిధిగా ఒకరిని ఎంపిక చేశారు.

మొహమ్మద్ షరీఫ్ అహ్మద్‌కు ఘన సన్మానం



విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనారిటీ సంబంధాల సలహాదారులు మొహమ్మద్ షరీఫ్ అహ్మద్ కడప పర్యటనలో భాగంగా గురువారం. కడపకు వచ్చారు. ఆయనను ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డెప్పగారి మాధవి, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు, జిల్లా అధ్యక్షుడు రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డిగృహానికి విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయనను సాదరంగా ఆహ్వానించి శాలువాతో సన్మానించడం జరిగింది.అనంతరం ఏపీ మోడల్ బాలుర ఉర్దూ పాఠశాలను సందర్శించి, విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకోవడం జరిగింది. విద్యార్థులకు అందుతున్న భోజన నాణ్యత, మౌలిక వసతుల నిర్వహణ గురించి అడిగి తెలుసుకుని, సమస్యలను పరిష్కరించేలా చూస్తానని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుదర్శన్ రెడ్డి, ఖాజా పీర్, జిలాని భాష, జియావుద్దీన్,పాల్గొన్నారు.

బాలికల విద్య ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి

జూనియర్ సివిల్ జడ్జి పిజె తేజసాయి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : ప్రభుత్వ వసతి గృహాలలో చదువుచున్న పేద బాలికల విద్య ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని రైల్వే కోడూరు జూనియర్ సివిల్ కోర్టు జడ్జి పిజె తేజసాయి వసతి గృహం అధికారిణి అమృత జ్యోత్స్నను ఆదేశించారు. కోర్టు సమీపంలో ఉన్న ప్రభుత్వ సోషియల్ వెల్ఫేర్ ఎస్సీ వసతి గృహం -1 ను గురువారం జడ్జి ఆకస్మికంగా తనిఖీ చేశారు. బాలికల భద్రతపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. వంట గదులను,బాత్ రూములను, డైనింగ్ హాల్ ను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.అనంతరం బాలకలతో సమావేశం అయ్యారు. ప్రభుత్వ మెనూ ప్రకారం రుచికరమైన భోజనం అందిస్తున్నారా బాలికలను అడిగి తెలుసుకున్నారు.రాత్రి సమయాలలో ఏమైనా ఇబ్బందులు ఎదురైతే తన దృష్టికి తీసుకు రావాలని బాలికలకు సూచించారు. అందరికీ బెడ్ షీట్లు ఉన్నాయా లేవా అని బాలికలను అడిగి తెలుసుకున్నారు. బాలికలలో ఉత్తీర్ణత శాతం సాధించాలని దిశానిర్దేశం చేశారు. అందరూ బాగా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదిగి ప్రభుత్వానికి, సోషియల్ వెల్ఫేర్ అధికారులకు, తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని కోరారు. వ్యక్తిగత పరిశుభ్రత కు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. వసతి గృహ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. వసతి గృహం పనితీరు పట్ల జడ్జి సంతృప్తి వ్యక్తం చేశారు. కోర్టు స్టాఫ్, టైపిస్టు భ్రమరాంబ, కానిస్టేబుల్, బాలికలు, వంటమనుషులు నాగమ్మ, విక్టోరియాపాల్గొన్నారు.

భావన టౌన్షిప్‌కు అనుమతులు ఉన్నా అడ్డంగా గోడ కట్టడం దారుణం

విశాలాంధ్ర- కడప కార్పొరేషన్: కడప జిల్లా, కడప సిటి, భావన టౌన్ షిప్ ప్లాట్ ఓనర్స్ గతంలో భావన టౌన్ షిప్ ప్లాట్ని కొనుగోలు చేసామని అన్ని అనుమతులతో ఉన్న బ్రిడ్జి, బాగున్న బ్రిడ్జి అది డ్యామేజిలో ఉన్నదని ఈనెల 26వ తేదీన నేషనల్ హైవేస్ ఈ.ఈ.భాస్కర్ రెడ్డి టీమ్ అర్ధంతరంగా బ్రిడ్జికి అడ్డంగా గోడ కట్టారని వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు పి రవీంద్రనాథ్ రెడ్డి. మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ భాష, నగర మేయర్ సురేష్ బాబు, గుమ్మ రాజేందర్ రెడ్డి కలెక్టర్కు వినతిపత్రం ఇచ్చారు. గురువారం ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ భావన టౌన్షిప్ స్థలం గురించి అన్ని అనుమతులు ఉన్న అధికారిని సదరు విషం గురించి అడుగగా సదరు బ్రిడ్జి టెస్టింగ్ చేయుటకు రాకపోకలు నిలిపివేయడమైనదని అధికారులు తెలిపినారు.అయితే అదే రోజు అర్ధరాత్రి ప్రొక్లైన్తో డ్యామేజ్ లేని బ్రిడ్జి, డ్యామేజిగా ఉంది.అని నిరుపించడానికి లేని డ్యామేజ్ని సృష్టించేందుకు రాత్రికి రాత్రి మొత్తం బ్రిడ్జిని డ్యామేజ్ చేస్తుండగా భావన టౌన్ షిప్ పార్టనర్స్ ఒకరైన మహేశ్వరరెడ్డి, ఇంకా ఎ.ఎల్ కాలనీ వాసులు ఇదేం అన్యాయమని అడ్డుకోవడానికి ప్రయత్నంచగా పోలీస్లు అడ్డగించి అతనిని, ఇంకా కొందరిని పోలీస్ స్టేషన్కు తరలించి పోలీసులు సహాయంతో ఎవ్వరినీ అక్కడకు రానీయకుండా బ్రిడ్జిని తీవ్రంగా డ్యామేజి చేయడమైనది.మేము అన్ని అనుమతులు ఉన్నాయని ఇక ఏ విధమైన ఇబ్బందులు లేవని,సామన్య, మధ్య తరగతికి చెందిన మేము ఇందులో ఇల్లు కట్టుకోవాలని, కొందరు ఇళ్ళు మరికొందరు భవిష్యత్తు అవసరాలకు ఉపయోగ పడుతుందనే ఎన్నో ఆశలతో ఇందులో ప్లాట్లులను కొనుగోలు చేసినామన్నారు. గత కొంత కాలంగా రవిశంకర్ రెడ్డి అనే రౌడీషీటర్ అనేక పర్యాయాలు రోడ్డు గురించి ధర్నా చేసినా అప్పటి కలెక్టర్ అన్నీ విచారించి సరిగ్గా ఉన్నాయని డిటెల్డ్ రిపోర్టు ఇవ్వడమైనదన్నారు. అటువంటి బ్రిడ్జిని అన్యాయంగా కూలగొట్టడం అడ్డంగా గోడ కట్టడం చాలా దారుణం అన్నారు. ఈ విధమైన చట్ట విరుద్ధమైన చర్యలకు పాల్పడిన వారిపై కట్టపరమైన చర్యలు తీసుకొని మాకు ఎ ఎల్ కాలనీ నివాసులకు గుడి చర్చి వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా మాకు తగు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ బోర్డు మాజీ చైర్మన్ పులి సునీల్ కుమార్, మహేష్ రెడ్డి, నాగిరెడ్డి షఫీ నాగేంద్ర దాసరి శివ పాల్గొన్నారు.

పేదలకు ఇంటిస్థలాలు ఇవ్వకపోతే దీక్షలు : సిపిఐ

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : పేదలకు ఇంటి స్థలాలు సాగు భూములు ఇవ్వక పోతే సంబంధిత తహశీల్దార్ కార్యాలయం ఎదుట రిలే నిరాహారదీక్షలు చేపడతామని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య ప్రభుత్వ యంత్రాంగాన్ని హెచ్చరించారు. గురువారం చిట్వేల్ మండలంలోని వివిధ గ్రామాల లో పర్యటించారు. చిన్నయ్య మాట్లాడుతూ నియోజక వర్గం చిట్వేల్ మండలంలోని తిమ్మాయిపాలెం గ్రామ పంచాయతీలోని గట్టుమీద పల్లె గ్రామం పక్కన 2 సర్వే నెంబర్ లో 2017 లో 2 సెంట్లు చొప్పున తెలుగుదేశం ప్రభుత్వం పేదలకు ఇంటి పట్టాలు ఇచ్చారు. ఇంతవరకు హద్దులు చూపించలేద న్నారు. తక్షణం హద్దులు చూపించాలని డిమాండ్ చేశారు.

కక్షసాధింపులకే ప్రభుత్వం ప్రాధాన్యం

(మొదటి పేజీ తరువాయి) ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రమాణం చేయించారు. పి రవీంద్రనాథ్ రెడ్డి అధ్యక్ష వహించగా మాజీ డిప్యూటీ సీఎం అంజద్ భాష, నగర మేయర్ సురేష్ బాబు, రాజంపేట బద్వేలు శాసనసభ్యులు ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, డాక్టర్ సుధా, మాజీ ఎమ్మెల్యేలు రఘురాం రెడ్డి, గడికోట శ్రీకాంత్ రెడ్డి, సతీష్ రెడ్డి, తదితర నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు 8 నెలల పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి కరువైందని వైసిపి నాయకులు పై కక్ష సాధింపుల చర్యలు ఎక్కువయ్యాన్నారు. అక్రమ కేసులు పెట్టి జైల్లో నిర్బంధిస్తున్నారని కార్యకర్తలు ఎవరు అధైర్య పడకూడదని భవిష్యత్తులో మనదేనని ప్రతి ఒక్కరూ సైనికుల కష్టపడి పార్టీని తిరిగి అధికారంలోకి ఇచ్చి జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకునేందుకే ఇప్పటినుంచి పోరాటాలు నిర్వహించాలన్నారు కష్టపడి ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తుంగల్లో తత్కారన్నారు. సూపర్ సిక్స్ పథకాలు ఏమయ్యాయి అని ప్రశ్నించారు తల్లికి వందనం రైతు భరోసా విద్యా దీవెన వంటి పథకాలు నిర్వీర్యం చేశారని ఆరోపించారు రాష్ట్రంలో చంద్రబాబు డైవర్షన్ పాలిటిక్స్ తరలిపి అభివృద్ధిని గాలికి వదిలేశారన్నారు. కూటమి ప్రభుత్వాల వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ఎండ కట్టాలని పిలుపునిచ్చారు. తొలిత వైఎస్ విగ్రహానికి వైసిపి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా నలుమూల నుండి కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కుష్టువ్యాధి రహిత సమాజాన్ని సాధిద్దాం

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : కుష్టువ్యాధి లేని సమాజాన్ని సాధిద్దాం అని అదనపు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ శైలజ పిలుపునిచ్చారు. గురువారం గాంధీ వర్ధంతి సందర్భంగా శెట్టిగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న లిలియన్ మేయర్ జ్యోతి లెప్రసి కాలనీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యాధి పట్ల నిర్లక్ష్యం చేస్తే అంగవైకల్యం కు దారితీస్తుందన్నారు. కుష్టు వ్యాధిపైన ప్రజలకు అవగాహన కల్పించుట కు 20 జనవరి 2025 నుండి 2 ఫిబ్రవరి 2025 వరకు ఇంటింటి సర్వే కొనసాగుతుందన్నారు. స్వర్గీయ జి లక్ష్మమ్మ, వెంకటరెడ్డి వారి జ్ఞాపకార్థంగా కుమారుడు జివిఎస్ తలిసిపేషెంట్లకు దుప్పట్లు అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు సందీప్, సౌజన్య, రవికుమార్, శంభుప్రసాద్, గురప్ప, సురేష్, వైద్య సిబ్బంది శివశంకర్ గౌడ్, సావిత్రి, అరుణ, అన్నపూర్ణ,గిరిజ, సుజాత, ఎఎన్ఎం అరుణ, ఉమామహేశ్వరి, జ్యోతి కాలనీ వాసి ధనంజయనాయుడు, పాల్గొన్నారు.

అభివృద్ధి గురించి మాట్లాడే అర్హత బీటెక్ రవికి లేదు: వైసిపి

విశాలాంధ్ర-పులివెందుల: అభివృద్ధి గురించి మాట్లాడే అర్హత బిటెక్ రవికి లేదని వైసీపీ నాయకులు తేల్చిచెప్పారు. స్థానిక జగన్ క్యాంపు కార్యాలయంలో గురువారం వారు విలేకరులతో మాట్లాడుతూ అభివృద్ధి అనే పదం వింటే ప్రజలకు వైఎస్ కుటుంబమే గుర్తుకు వస్తుందన్నారు. మీ చంద్రబాబు నాయుడు పులివెందుల నియోజవర్గానికి కడప జిల్లాకు ఏమి అభివృద్ధి చేశారో అవి చెబితే మంచిదని, తెలిసి తెలియక మాట్లాడితే సహించేది లేదన్నారు. ఎవరు అభివృద్ధి చేశారు ప్రజలకు బాగా తెలుసునని మీ కూటమి ప్రభుత నాయకులు తెలిసి తెలియక చెప్పే మాటలు నమ్మాల్సిన పని లేదన్నారు. ఈ ఎనిమిది నెలల కూటమి ప్రభుత్వంలో పులివెందుల నియోజకవర్గంలో మీరు అభివృద్ధి చేసింది ఏమిటో చెప్పాలని వారి ప్రశ్నించారు. టిడిపి నాయకులు నిజానిజాలు తెలుసుకొని వాస్తవాలుమాట్లాడాలన్నారు. విలేకరులతో సమావేశంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, వైస్ చైర్మన్ హాఫీజ్, మాజీ చైర్మన్ చిన్నప్ప, పట్టణ కన్వీనర్ గంగాధర్ రెడ్డి, జే సి ఎస్ ఇంచార్జ్ పార్నపల్లి కిషోర్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ కోళ్ల భాస్కర్, రాష్ట్ర నూర్ భాషా సంఘం అధ్యక్షులు ఓ రసూల్, లు ప్రశ్నించారు.

ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే కఠిన చర్యలు

విశాలాంధ్ర-రామసముద్రం: ప్రభుత్వ భూముల ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని రామసముద్రం తహసీల్దార్ నిర్మలాదేవి అక్రమార్కులను హెచ్చరించారు. మండలంలోని కాప్పల్లి పంచాయతీ అజ్జమ రెడ్డిపల్లి గ్రామానికి చెందిన నరసింహారెడ్డి వంక పరంబోకు ఆక్రమించి రైతులను ఇబ్బంది పెడుతున్నాడని గ్రామస్తులు ఫిర్యాదు చేయడంతో గురువారం వివాద స్థలాన్ని పరిశీలించి తప్పనిసరిగా వంక పరంబోకు వదలాలని తెల్పి చెప్పారు. రైతులకు ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే తప్పనిసరిగా చర్యలు ఉంటాయని తెలిపారు. 40 సంవత్సరాల నుండి పరిష్కారం కానీ సమస్యను పరిష్కరించడంతో ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల సర్వేయర్ నాగరాజ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

భాగంపల్లెలో పశు ఆరోగ్య శిబిరం

విశాలాంధ్ర-సుండుపల్లె: పశు సంవర్ధక శాఖ సుండుపల్లి మండలంలో భాగంపల్లి పంచాయతీలో భాగంపల్లి, గంగిరెడ్డిగారిపల్లి గ్రామాలలో గురువారం పశు ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేసి 42 పశువులకు ప్రథమ చికిత్స, 16 గర్భకోశ సమస్య గల పశువులకు, 6 పశువులకు కృత్రిమ గర్భధారణ, 11 పశువులకు సూలు పరీక్ష, 84 పశువులు 34 దూడలకు 1430 గొర్రెలకు మేకలకు నట్టాలనివారణ మందులు అందజేశారు. ఈ కార్యక్రమం లో డా కె. విజయ కుమార్ సహాయ సంచాలకులు, డా. రవి కుమార్ నారే రాయచోటి, సుండుపల్లి పశు సంవర్ధక శాఖ సిబ్బంది, గోపాల మిత్రలు పాల్గొన్నారు.

వైసీపీ, టిడిపి దొందూ దొందే

విశాలాంధ్ర-వేంపల్లి: వైసీపీ, టిడిపి దొందూదొందేన, ఈ రాష్ట్రంలో పాలన పెనం మీద నుండి నిప్పుల పొయ్యిలో పడ్డట్టు తయారైందని ఏపీసీసీ మాజీ అధ్యక్షులు డాక్టర్ సాకే శైలజానాథ్, ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్. తులసి రెడ్డి ధ్వజమెత్తారు. గురువారం వేంపల్లిలో డాక్టర్ సాకే శైలజానాథ్, డాక్టర్ ఎన్.తులసి రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడుతూ జగన్ అరచేతిలో వైకుంఠం చూపిస్తే, చంద్రబాబు కైలాసం చూపిస్తున్నాడని ఎద్దేవా చేశారు. వైకాపా ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల, అరాచక, మద్య, జూద, డ్రగ్, గంజాయి ఆంధ్రప్రదేశ్‌గా తయారు చేసి వెళ్లి పోయింద న్నారు. ప్రస్తుతం టిడిపి కూటమి పాలన అంత కంటే అధ్వా నంగా తయారైందన్నారు. టిడిపి కూటమి పార్టీలు ఎన్నికలకు ముందు బారెడు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక బెత్తెడు హామీలు కూడా అమలు చేయలేదని రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దిగజారి పోయిందని, గాడిలో పెట్టేందుకు కొంత సమయం పడుతుందని, అంతవరకు సంక్షేమ పథకాలు అమలు చేయలేమని, ప్రజల పై పన్నుల భారం తప్పదని, ముఖ్యమంత్రి చావు కబురు చల్లగా చెప్పడం దురదృష్టకరమని మండిపడ్డారు. ఇది ఖచ్చితంగా నమ్మక ద్రోహం అన్నారు. మీడియా సమావేశంలో అనంతపురం మాజీ అధ్యక్షులు ప్రతాప్ రెడ్డి, సుబ్రమణ్యం, రామకృష్ణ, తిరుపాల్ రెడ్డి, అనిల్ కుమార్ రెడ్డి, అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న, వేమయ్య, వేమా నాగరాజు, వెంకటేష్, రాజు, రమణ తదితరులు పాల్గొన్నారు

ప్రజా నాయకుడు..

- నాడు ఒక్కడే.. నేడు అతడే ఒక సైన్యం..
- పార్టీ సిద్ధాంతాలతో నిత్యం జనంలోనే..
- అన్నమయ్య జిల్లా పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి

విశాలాంధ్ర-రాజంపేట: నాడు ఒక్కడే.. నేడు అతడే ఒక సైనికుడయ్యాడు. పదవి కంటే.. ప్రజలే ముఖ్యం.. అనే సిద్ధాంతంతో వెన్నుపోటు రాజకీయాలకు భయపడకుండా.. అధినేత చంద్రబాబు నాయుడు, యువ నాయకుడు నారా లోకేష్ సారధ్యంలో అన్నమయ్య జిల్లా పార్లమెంట్ అధ్యక్షుడిగా, ప్రజా నాయకుడిగా రాజంపేట అభివృద్ధికి బాటలు వేస్తున్నాడు. 2024 ఎన్నికల్లో అసెంబ్లీ టికెట్ ఆశించి. రాకపోయినప్పటికీ ఏమాత్రం విశ్వాసం కోల్పోకుండా.. ఎన్ని అడ్డంకులు ఎదురైనా చెక్కుచెదరని ఆత్మవిశ్వాసంతో నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్న ప్రజా నాయకుడు రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు అని చెప్పడంలో సందేహం లేదు. రాజకీయ జీవితంలో ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని, పోరాటాల ధీరుడిగా రాజంపేట నియోజకవర్గంలో అతి తక్కువ కాలంలోనే తనకంటూ ఓ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న అన్నమయ్య జిల్లా రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు పై విశాలాంధ్ర ప్రత్యేక కథనం.

అభిమానిగా, ఆరాధ్య కథానాయకుడిగా ఎన్టీఆర్ ను మొదటి నుండి ప్రేమిస్తూ.. అనుసరిస్తూ వచ్చిన చమర్తి జగన్మోహన్ రాజు తెలుగుదేశం పార్టీ అధినేత లెజెండరీ నాయకుడైన చంద్రబాబు కోసం విలువలతో కూడిన రాజకీయ నేతగా పార్టీ కోసం పనిచేస్తూ వచ్చారు. నియోజకవర్గంలో బలమైన క్షత్రియ వర్గానికి చెందిన ఆయన నారా చంద్రబాబునాయుడు, నారా లోకేష్ నేతృత్వంలో తెలుగుదేశం పార్టీ నుండి ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చి పార్టీని క్షేత్రస్థాయిలో బలపడడానికి శక్తి వంచన లేకుండా కృషి చేశారు. పార్టీ పట్ల ఆయనకు ఉన్నటువంటి నిజాయితీని, పనితనాన్ని గుర్తించిన అధినేత చంద్రబాబు నాయుడు అన్నమయ్య జిల్లా పార్లమెంట్ అధ్యక్షుడిగా నియమించారు. ఎన్నికల సమయంలో టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు రాజంపేటలో అడుగుపెట్టింది మొదలు, ఆయన వెంట ఉంటూ తిరుగు ప్రయాణం అయ్యేంతవరకు ఆయనకు రక్షణగా, భారీ జన సమీకరణతో ఘన స్వాగతాలను సైతం ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. మరోవైపు పసుపు శ్రేణుల అందరి సహకారంతో సభ్యత్వాల నమోదులో రాజంపేటను రాష్ట్రస్థాయిలో మొదటి స్థానంలో నిలబెట్టి చరిత్రను తిరగ రాశారు. రాజంపేట రాజకీయాల్లో తనకంటూ ఎటువంటి బ్యాక్ గ్రౌండ్ లేనప్పటికీ నాడు ఒక్కడిగా అడుగుపెట్టి.. నేడు అతడే ఒక సైనికుడై పసుపు శ్రేణులతో కలిసి ముందుకు సాగుతున్నాడు. ఎవరి తోను వ్యక్తిగత విభేదాలు లేకుండా పార్టీ సిద్ధాంతాలు కోసం, అభివృద్ధి కోసం పరితపించే ఆయన అంటే పలు పార్టీలకు చెందిన రాజకీయ నాయకుల సైతం అభిమానించే విధంగా ఆయన పేరు తెచ్చుకున్నారు. కార్యకర్త స్థాయి నుండి నాయకుడు స్థాయికి వచ్చిన ఆయన కార్యకర్తల కోసం అవసరమైతే ఏదైనా చేసేందుకు ముందు వరుసలోనే ఉండే వ్యక్తిత్వం ఆయనది. తాను కూడా కార్యకర్తగా కష్టపడి పైకి వచ్చిన సందర్భాలను ఎప్పటికప్పుడు గుర్తు చేసుకుంటూ నాయకులతో పాటు కార్యకర్తలకు కూడా సమాన గౌరవం ఇవ్వడం ఆయన వద్దనే చూడవచ్చు అని చెప్పడంలో సందేహం లేదు.

చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ వర్ధంతి

విశాలాంధ్ర-మదనపల్లె: చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ఎంపీ ఆనందం, కోశాధికారి పట్నం గిరిజన్ మాల్, వ్యవస్థాపక జనరల్ సెక్రటరీ ఏ.కవిత రాణి, ముత్తు ఆంగ్ల మాధ్యమా పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ఆనంద వృద్ధాశ్రమంలోని వృద్ధులు మరియు చిన్నారులు మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఆనందం మాట్లాడుతూ మనం మన కోసం చేసేది మనలోనే అంతరించిపోతుంది. ఇతరుల కోసం చేసేది శాశ్వతంగా నిలుస్తుంది అనేదానికి నిలువెత్తు నిదర్శనం గాంధీ. ఓపికకు సహనానికి అహింసకు నిలువెత్తు రూపం మహాత్మా గాంధీ ఆయన అడుగుజాడల్లో ప్రస్తుత యువత నడవాలి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం అనంతరం విజయభారతి విద్యాసంస్థల అధినేత డాక్టర్ సేతు మనవరాలు నీహారా జన్మదినం సందర్భంగా ఉదయం అల్పాహార అన్నదాన వితరణతో పాటు కేక్ కట్ చేసి వారి సంతోషాన్ని పిల్లలతో పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ జనరల్ సెక్రటరీ ఏ కవిత రాణి, సేతు కుమార్తె విజయభారతి వైస్ ప్రిన్సిపల్ నిక్షిత మేడం పాల్గొన్నారు. రమేష్ నాయుడు, హాస్మిద్ నాయుడు జన్మదినం సందర్భంగా చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థకు 100 కేజీల బియ్యాన్ని వితరణ చేశారు. వివేకానంద ఆశయం ఫౌండేషన్ బెంగళూరు అనేక సేవా కార్యక్రమాలు చేసి తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్ నందు చోటు సంపాదించుకున్న ఓం కుమార్ కుమార్తె పరిణిక మొదటి జన్మదిన వేడుకలు చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థలో పిల్లల మధ్య వృద్ధుల మధ్య కేక్ కట్ చేసి పిల్లలకి అన్నదాన వితరణ చేసి వారి సంతోషాన్ని పంచుకున్నారు.

వెంకట శెట్టిపల్లి పొలాల్లో
ఒకరు అనుమానస్పద మృతి

విశాలాంధ్ర-బద్వేలు: మండల పరిధిలోని వెంకటశెట్టిపల్లె గ్రామా నికి చెందిన వ్యక్తి రాజుపాలెం పొలాల్లో బేరం నరసింహారెడ్డి (55) అనుమానస్పదంగా మృతి చెందా డు. మృతుని కుటుంబం బెంగళూరు లో వ్యాపారాలు చేస్తూ భూములు రీ సర్వే ఉందని ఇటీవల గ్రామానికి వచ్చాడని భూములను చూసి వస్తానని ఇంటి దగ్గర నుంచి వెళ్లిన వ్యక్తి అనుమానస్పదంగా మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బద్వేల్ రూరల్ సిఐ నాగభూషణం అనుమానస్పద మృతిగా కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నారు. డాగ్ స్క్వాడ్‌తో పరిశీలించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. గ్రామస్తులు మృతదేహంతో రోడ్డుపై బైఠాయించి ఆందోళన నిర్వహించారు. పోలీసులు జోక్యం చేసుకొని న్యాయం చేస్తామని హామీ ఇచ్చిన తర్వాత ధర్నా విరమించారు.

3డి గేమ్ డెవలప్‌మెంట్‌పై సమగ్ర వర్క్‌షాప్

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లె సమీపం లోని మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ సహకారంతో యూనిటీ 3డి గేమ్ డెవలప్‌మెంట్‌పై సమగ్ర వర్క్‌షాప్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ మాట్లాడుతూ విద్యార్థులు, అధ్యాపకులు మరియు పరిశ్రమ నిపుణులు చురుకుగా ఈ కార్యక్రమం పాల్గొనడం ఆనందంగా ఉందని అన్నారు. ఇంటరాక్టివ్ 3డి వాతావరణాలు మరియు గేమ్ అభివృద్ధి రంగంలో నైపుణ్య అభివృద్ధి వైపు మళ్లించడానికి ఇది ఒక మంచి అవకాశం అని అన్నారు. వీడియో గేమ్‌లు, సిమ్యులేషన్‌లు మరియు వర్చువల్/ఆగ్మెంటెడ్ రియాలిటీ అనుభవాల కోసం లీనమయ్యే 3డి వాతావరణాలను సృష్టించడంపై ప్రతి ఒక్కరు దృష్టి సారించాలని ఆయన అన్నారు. ఈ వర్క్‌షాప్ కు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ నుండి రిసోర్స్ పర్సన్లు, ఎగ్జిక్యూటివ్ టెక్నికల్ ప్రోగ్రామ్స్ మిస్టర్ ఎం గౌస్‌పీర్ మరియు ఎగ్జిక్యూటివ్ టెక్నికల్ ప్రోగ్రామ్స్ సి.సతీష్ కుమార్‌లు వ్యవహరించారని, కళాశాల యాజమాన్యం తరుపున వారికీ కృతజ్ఞతలు తెలియజేసారు. బహుళ ప్లాట్‌ఫారమ్‌లలో 3డి ప్రపంచాలను రూపొందించడానికి, యానిమేట్ చేయడానికి మరియు ఆప్టిమైజ్ చేయడానికి యూనిటీ యొక్క శక్తివంతమైన గేమ్ ఇంజిన్ మరియు సి యాష్ స్క్రిప్టింగ్‌ను ఉపయోగించి అప్లికేషన్స్‌ను చేయించడం జరిగింది. కార్యక్రమంలో డాక్టర్ పి.రామనాథన్, కంప్యూటర్ సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగాధిపతి డాక్టర్ కె.దినేష్, సమన్వయకర్త-ఎస్‌డిసి డాక్టర్ వి బి తురై రాజ్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం విభాగాధిపతి డాక్టర్ దేవి, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఏఐవైఎఫ్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర-కడప రూరల్ : అఖిల భారత యువజన సమాఖ్య జిల్లా నూతన కమిటీ ఏక గ్రీవంగా ఎన్నుకున్నట్లు రాష్ట్ర కార్యదర్శి ఎన్. లెనిన్ బాబులు తెలిపారు. జిల్లా అధ్యక్షులుగా పి.ప్రభాకర్, జిల్లా కార్యదర్శిగా ఈ. శరత్ కుమార్, కార్యనిర్వాహక కార్యదర్శిగా సి.శివ నాగేంద్ర ఉపాధ్యక్షులుగా ఎమ్. బలరాం నాయక్, డి. ప్రదీప్, ఆర్.దస్తగిరి, సహాయ కార్యదర్శులుగా వి.శ్రీనివాసులు, డి.శివ, నవీన్‌లతో పాటు 29 మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. నూతనంగా ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ ఏఐవైఎఫ్ లక్ష్యాలను యువతలోకి తీసుకెళ్లి యువత హక్కుల కోసం నిరుద్యోగ హక్కుల కోసం ప్రాంత అభివృద్ధి కోసం పోరాటం చేస్తామని ఏఐవైఎఫ్‌ను మరింత బలోపేతం చేసి యువత హక్కులను కాపాడుదామని తెలిపారు.

సీఎం పర్యటన విజయవంతానికి రామ, లక్ష్మణుల మాస్టర్ ప్లాన్

విశాలాంధ్ర-రాయచోటి రూరల్ : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఫిబ్రవరి 1వ తేదీ అన్నమయ్య జిల్లాలో పర్యటించనున్న సందర్భంగా సీఎం పర్యటనను విజయవంతం చేసేందుకు రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, గురువారం మంత్రి కార్యాలయం నందు ఆయన సోదరుడు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి తో పలు అంశాల గురించి ఒకరికొకరు చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మొట్టమొదటిసారిగా రాయచోటి నియోజకవర్గానికి వస్తున్న ముఖ్యమంత్రి కార్యక్రమంలో ఎటువంటి చిన్న సమస్య కూడా తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు పగడ్బందీగా చేపట్టాలని తన సోదరుడికి సూచించారు. ఎ.మంచినీటి సమస్య తలెత్తకుండా ఉండేందుకు ప్రత్యేక డ్రమ్ములు ఏర్పాటు చేసి అందులో వాటర్ ప్యాకెట్లు నింపాలన్నారు. సీఎం ప్రసంగించేటప్పుడు స్టేజి పైన ఉండవలసిన వసతులు పక్కాగా ఉండాలన్నారు. రాయచోటి నియోజకవర్గంలో మొట్టమొదటిసారిగా జరిగే ముఖ్యమంత్రి పర్యటనను అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రతి ఒక్కరు సమన్వయంతో విజయవంతం చేయాలన్నారు.

జగన్ పాలనలో ఆర్థిక విధ్వంసం

విశాలాంధ్ర -అట్లూరు: రాష్ట్రంలో గడిచిన జగన్ ఐదేళ్ల పాలనలో ఆర్థిక విధ్వంసం జరిగిందని బద్వేల్ నియోజక వర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మంచూరుసూర్యనారాయణ రెడ్డి తెలిపారు. ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రా ల విభజన అనంతరం అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ప్రభుత్వం లోటు బడ్జెట్ తో అనేక సవాళ్లను ఎదుర్కొని రాజధాని లేని ఏపీకి అమరావతి రాజధానిగా, ప్రతి సోమవారం పోలవరం నిర్మాణానికి కేటాయించిన అత్యంత వేగవంతమైన సుస్థిర పాలన అందించారన్నారు. జగన్ పాలనలో అప్పుల ఊబిలో ఉన్న ఏపీ బీహార్ కన్నా దారుణ పరిస్థితి నెలకొని ఉన్న ఎన్నికలలో ఇచ్చిన హామీలలో భాగంగా పెన్షన్ పెంపు మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అనేక సంక్షేమ పథకాలను వరుసగా అమలు చేసుకుంటూ వస్తున్నారని అన్నారు. 10 లక్షల కోట్లు అప్పు, ఏడాదికి రూ. 71 వేల కోట్లు అసలు వడ్డీ చెల్లించాల్సి రావడంతో చంద్రబాబు ప్రభుత్వానికి గుదిబండలా మారిందని ఆయన పేర్కొన్నారు. గడిచిన ఏడు నెలల్లో ఆరోగ్యశ్రీ, ఫీజు రీయంబర్స్ మెంట్, వంటివాటికి జగన్ ప్రభుత్వం పెట్టిన బకాయిలు 22 వేల కోట్ల రూపా యలను చంద్రబాబు ప్రభుత్వం చెల్లించిందని ఆయన చెప్పారు. ఎన్ని ఆర్థిక సమస్యలు ఎదురైనా సంక్షేమం పక్కా గా అమలు చేసే సమర్థత చంద్రబాబు కుందని మంచూరు సూర్యనారాయణ రెడ్డితెలిపారు.

గతానికి భిన్నంగా గ్రామాల అభివృద్ధి !

-తాగునీరు, పరిశుభ్రతకు ప్రాధాన్యత

-అధికారులు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకోవాలి: ఎమ్మెల్యే పుత్తా చైతన్యరెడ్డి

విశాలాంధ్ర- యర్రగుంట్ల : గతానికి భిన్నంగా గ్రామాల అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి జరుగుతోందని కమలాపురం ఎమ్మెల్యే పుత్తా చైతన్యరెడ్డి స్పష్టం చేశారు. గురువారం వీరపునాయునిపల్లె మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ రఘునాథరెడ్డి అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే మాట్లా డుతూ గత ప్రభుత్వ హయాంలో స్థానిక సంస్థల నిధులను దారి మళ్లించిన కారణంగా అభివృద్ధి అటకెక్కిందని విమర్శించారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం తాగునీరు, పారిశుధ్యం, వీధిదీపాలు, విద్యుత్ వంటి పనులకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతోందన్నారు. రాజకీయాలతో నిమిత్తం లేకుండా ప్రజా సమస్యలపై తనను ఎవరైనా ఎప్పుడైనా కలువవచ్చునని ఎమ్మెల్యే సూచించారు. అధికారులు రాబోవు వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ముందస్తు చర్యలకు ఉపక్రమించాలని చైతన్య సలహా ఇచ్చారు. సమావేశంలో పలువురు సభ్యులు 2004 ప్రభుత్వ గృహాలకు సంబంధించి నిలిచిపోయిన వాటి సమస్యను ప్రస్తావించగా వాటి వివరాలతో కూడిన నివేదికను సిద్ధం చేయాలని ఎమ్మెల్యే హౌసింగ్ అధికారులను ఆదేశించారు. మండల వ్యవసాయ అధికారి శ్యాంబాబు మాట్లాడుతూ మండలంలో సుమారు 30వేల ఎకరాల బుడ్డశనగ పంటకు సంబంధించి 6834 మంది రైతులు బీమా ప్రీమియం చెల్లించి ఉన్నారని చెప్పగా ప్రస్తుతం పంటకోత ప్రయోగాలు కొనసాగుతున్న నేపథ్యంలో రైతులకు న్యాయం జరిగేలా అధికారులు వ్యవహరించాలని ఎమ్మెల్యే సూచించారు. మండలంలోని పలు అంగన్‌వాడీ కేంద్రాలకు విద్యుత్ సౌకర్యం లేదని సూపర్‌వైజర్ ప్రస్తావించగా సోమవారం నాటికి విద్యుత్ సరఫరా అయ్యేటట్లు చూడాలని చైతన్య ఆదేశించారు. పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని రైతులకు ఉపయుక్తంగా తీర్చిదిద్దాలని ఎమ్మెల్యే ఆదేశించా రు. రైతులకు అవసరమైన పరికరాలను సాధ్యమైనంత త్వరలో పంపిణీ చేయడం జరుగుతుందని చైతన్య పేర్కొన్నా రు. ఇదిలా ఉండగా ఖరీఫ్, రబీ సీజన్లలో రైతులు సాగుచేసిన పంటలు ప్రకృతి వైపరీత్యాలతో దెబ్బతిన్న నేపథ్యంలో పంట పరిహారం మంజూరు చేయాలని కోరుతూ సమావేశం ఓ తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించింది. ఎమ్మెల్యేకు బాణా సంచా పేలుళ్లతో ఘనస్వాగతం లభించింది. సభ్యులు దుశ్శాలువ లు, పూలమాలలతో చైతన్యను సత్కరించారు. కార్యక్రమం లో మండల తాహసీల్దార్ లక్ష్మీదేవి, ఎంపీడీవో చంద్ర శేఖర్, ఈవోపీఆర్డీ పలరాంసింగ్, పీహెచ్‌సీ వైద్యులు మహ్మద్, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ సుజాత, టీడీపీ మండల ఇన్‌ఛార్జి బైరెడ్డి భాస్కర్‌రెడ్డి, పాల్గొన్నారు.

నేడు వైవీయూలో ప్రేరణ ఉపన్యాస కార్యక్రమం

విశాలాంధ్ర-కడప వైవీయూ : యోగివేమన విశ్వవిద్యాలయంలో మానసిక వికాస ప్రేరణ కార్యక్రమం ప్రాంగణంలోని ఏపీజే అబ్దుల్ కలాం గ్రంథాలయ ప్రాంగణంలో నిర్వహిస్తున్నట్లు వైవీయు ప్రిన్సిపల్ ఆచార్య ఎస్.రఘునాథ రెడ్డి తెలిపారు. ప్రపంచ ప్రఖ్యాతి పొందిన ఎడ్యుకేటర్, మోటివేషనల్ స్పీకర్, సాఫ్ట్ స్కిల్స్ ట్రైనర్, రైటర్, హైదరాబాద్ లోని వర్ల్డ్స్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సక్సెస్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ ఎన్.వి. వర్లు వస్తున్నారని తెలిపారు. ముఖ్య అతిథిగా వైవీయూ వీసీ ఆచార్య కృష్ణారెడ్డి, గౌరవ అతిథిగా కులసచివులు ఆచార్య పి.పద్మ హాజరవుతున్నారని తెలిపారు. అధ్యాపకులు, విద్యార్థులు, స్కాలర్లు, బోధనేతర సిబ్బంది ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మహాత్ముడికి నివాళి

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణంలో గురువారం జాతిపిత మహాత్మాగాంధీకి వైసీపీ నాయకులు నివాళులు అర్పించారు. గాంధీజీ వర్ధంతిని పురస్కరించుకుని పట్టణ పరిధిలోని ముద్దనూరు వెళ్లే మార్గంలో మహాత్మాగాంధీ విగ్రహానికి నివాళులు అర్పించారు. అనంతరం జాతిపిత జీవిత చరిత్ర, పోరాట పటిమ తదితర అంశాలను వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సత్యం, అహింస, సత్యాగ్రహం, నిరాడంబరత అనబడు గాంధీజీ ఆయుధాలకు కాలదోషంలేదని, అవి సార్వకాలీనం, సార్వ జనీనం, సార్వ ప్రాంతీయమన్నారు. మహాత్ముడిని ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని దేశాభివృద్ధికి సహకరించాలని వారు కోరారు.

వాసవీక్లబ్ ఆధ్వర్యంలో... : పులివెందుల పట్టణంలో గురువారం ఆర్యవైశ్య సంఘం, వాసవీక్లబ్ ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు పట్టణ పరిధిలోని మహాత్ముడి విగ్రహానికి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఉగ్రవాదం మావోయిజం, ఫ్యాక్షనిజం మానవజాతి మనుగడకు ప్రమాదంగా పరిణమించిన నేటి పరిస్థితిలలో గాంధీ మార్గమే శరణ్యమన్నారు. గ్రామ స్వరాజ్యం, స్వావలంబన, స్వయంపాలన గాంధీజీ ఆశయాలని, ఆయన ఆశయ సాధనం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో ఆర్యవైశ్యసంఘం అధ్యక్షులు దేసు శ్రీనివాసులు, డిస్ట్రిక్ క్యాబినెట్ జాయింట్ సెక్రటరీ మేడం దినేష్‌కుమార్, వాసవిక్లబ్ రీజినల్ చైర్మన్ దిండుకుర్తి నాగభూషణం, ప్రెసిడెంట్ రొట్టెల వినోద్‌కుమార్, జోనల్ చైర్మన్ సగళా మహేంద్రబాబు, సెక్రటరీ మిట్ట మహేశ్వరగుప్తా, ట్రెజరర్ మెంటా హరికిషన్, క్లబ్ మెంబరు రాజశేఖర్‌గుప్తా, సాయిబాబా, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ సెంటర్లను తనిఖీ చేసిన ప్రిన్సిపాల్ సెక్రటరీ

విశాలాంధ్ర- పీలేరు : మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సూర్య కుమారి గురువారం పీలేరు మండలం లోని ఎల్లమంద క్రాస్ కలకడ మండ లంలోని బాటవారిపల్లె అంగన్వాడీ కేంద్రాలను ఆకస్మిక తనిఖీలు చేశారు ఈ సందర్భంగా పిల్లలతో ఆమె నేరుగా మాట్లాడారు మెనూ ప్రకారం పౌష్టికాహారాన్ని అందిస్తున్నారా లేదా అని ఆరా తీశారు అంగన్వాడీ కేంద్రాల్లోని చిన్నపిల్లల అభ్యసన సామర్థ్యాలను పరీక్షించారు సకాలంలో వైద్యులు వచ్చి చిన్న పిల్లలకు గర్భిణీలకు బాలింతలకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు చిన్న పిల్లల వయసును బట్టి ఎత్తు బరువు ఉన్నారో లేదో అని తెలుసుకున్నారు ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రాల నిర్వాహకులపై సంతృప్తి వ్యక్తం చేశారు కార్యక్రమంలో జిల్లా ఐసిడిఎస్ పిడి రమాదేవి సిడిపిఒ రాజమ్మ డి ఎల్ డి ఓ లక్ష్మీపతి పర్యవేక్షకురాలు ఉమా అక్కయమ్మ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ కుష్టు నిర్మూలన వ్యతిరేక దినం సందర్భంగా ర్యాలీ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: సర్వోదయ ఇంటిగ్రేటెడ్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మ గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని పట్టణంలోని వైఎంఆర్ కాలనీలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు జాతీయ కుష్టు నిర్మూళన వ్యతిరేక దినం సందర్భంగా అవగాహన సమావేశం నిర్వహించి అనంతరం పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ మోహన్ కాంత్ మాట్లాడుతూ కుష్టు వ్యాధి గ్రస్తులకు గాంధీ ఎనలేని సేవలు చేయడమే కాక వారి పట్ల చూపిన ప్రేమ, తన ఆశ్రమంలో రోగులకు గాయాలను తన చేతులతో శుభ్రపరచి తద్వారా ప్రపంచానికి కుష్టు వ్యాధి గ్రస్తులను తాకిన గాయం శుభ్రం చేసి కుష్టు వ్యాధి సోకదు అని తెలియజేశారని తెలిపారు. డీపీఎంఒ శివశంకరయ్య మాట్లాడుతూ కుష్టు వ్యాధి లక్షణాలు వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను అవగాహన కల్పించారు. కుష్టు వ్యాధి గ్రస్తులను ప్రేమతో ఆదరించాలని వారి పట్ల సమాజంలో చిన్న చూపు చూడకుండా ఆదరించాలని తెలిపారు. కావున కుష్టు రహిత సమాజం కొరకు ప్రతి ఒక్కరు సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐఆర్‌డి సొసైటీ ప్రెసిడెంట్ ఎంవి సుబ్బారెడ్డి, సిబ్బంది, ఆశాలు పాల్గొన్నారు.